

చార్టర్ బోటులో భారీ పేలుడు..

11 మందికి గాయాలు

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక



మోదీకి వెంకటగిరి జామ్దానీ శ్రీవారి చిత్రం...

పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 74 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, సోమవారం 11-05-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## నాడు పీకలు కోసి నేడు నీతులు మాట్లాడటమా?

వైసీపీ నేతలపై కొల్లు రవీంద్ర ఫైర్



- వైసీపీ నేతలపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర విమర్శలు
- నాడు అరాచకాలు చేసి నేడు నీతులు చెబుతున్నారని ఎద్దేవా
- విద్యా, వైద్య రంగాలను జగన్ సర్కార్ నాశనం చేసిందని ఆరోపణ
- ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టింది వైసీపీయేనని ఫైర్
- పీపీపీ విధానంతోనే మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం

వైసీపీ నేతలు నాడు ప్రజల పీకలు కోసి, అరాచకాలకు పాల్పడి.. నేడు నీతులు మాట్లాడటంహాస్యాస్పదంగా- మిగతా 2 లో

## ఏపీలో టీడీపీ కోసం పనిచేసి ఇప్పుడు విజయ్ క్యాబినెట్ లో మంత్రి అయింది ఎవరీ కీర్తన?



- తమిళనాడు కేబినెట్‌లో మంత్రిగా ప్రమాణం చేసిన యువనేత కీర్తన
- విజయ్ మంత్రివర్గంలో అతి పిన్న వయస్కురాలు, ఏకైక మహిళగా గుర్తింపు
- గతంలో ఏపీలో టీడీపీ డిజిటల్ వ్యూహకర్తగా పనిచేసిన నేపథ్యం
- టీడీపీ 'సూపర్ సిక్స్' పథకాల ప్రచారంలో కీలక పాత్ర పోషించిన కీర్తన
- శివకాశీ నియోజకవర్గం నుంచి గెలిచిన తొలి మహిళా ఎమ్మెల్యేగా రికార్డు

తమిళనాడు రాజకీయాల్లో ఒక ఆసక్తికరమైన అధ్యాయం మొదలైంది. నిన్నమొన్నటి వరకు ఆంధ్రప్రదేశ్‌లో - మిగతా 2 లో

# ప్రధాని మోదీ మా ఇంటికి రానుండడం ఎంతో ప్రత్యేకం

- తెలంగాణ పర్యటన కోసం హైదరాబాద్ వస్తున్న ప్రధాని మోదీ
- చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ కానున్న వైనం
- మోదీ రాక తమ కుటుంబానికి ప్రత్యేకమని చంద్రబాబు హర్షం
- తెలంగాణ పర్యటనలో భాగంగా సికింద్రాబాద్ సభకు హాజరుకానున్న మోదీ



2లో

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ హైదరాబాదులో ఏపీ సీఎం చంద్రబాబు నివాసానికి విచ్చేయనున్నారు. తెలంగాణ పర్యటన నిమిత్తం నగరానికి వస్తున్న ప్రధాని మోదీ,

# ఈ 'మామ' మీకు అన్ని విధాలా మంచి చేస్తాడు

- తమిళనాడులో కొత్త శకం ప్రారంభమైందన్న విజయ్
- యువత తనకు అండగా నిలిచిందన్న ముఖ్యమంత్రి
- ప్రభుత్వంలో ఒకటే పవర్ సెంటర్ ఉంటుందని హామీ
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై త్వరలో శ్వేతపత్రం విడుదల చేస్తామన్న సీఎం



2లో

తమిళనాడులో నిజమైన లౌకిక, సామాజిక న్యాయంతో కూడిన కొత్త శకం ప్రారంభమైందని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన విజయ్ అన్నారు. సీఎంగా ప్రమాణ స్వీకారం

## తమిళనాడులో మిత్రుడికి కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచింది



- దశాబ్దాల పాటు మిత్రపక్షంగా ఉన్న డీఎంకేను వదిలేసిందని వ్యాఖ్య
- డీఎంకేతో పొత్తు వల్ల కాంగ్రెస్ ఎన్నోసార్లు సంక్షోభాల నుంచి బయటపడిందని వ్యాఖ్య
- రాజకీయ ఉనికి కోసం కాంగ్రెస్ ఎంతటి నీచ రాజకీయానికైనా దిగజారుతుందని ఆగ్రహం

కాంగ్రెస్ పార్టీ తమిళనాడులో దశాబ్దాల పాటు తనకు మిత్రపక్షంగా ఉన్న డీఎంకేకు వెన్నుపోటు - మిగతా 2 లో

## విజయ్ ప్రమాణ స్వీకారానికి రాహుల్ గాంధీ



- తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణ స్వీకారం నేడే
- కాంగ్రెస్, ఇతర పార్టీల మద్దతుతో విజయ్ ప్రభుత్వం ఏర్పాటు
- మొత్తం 120 మంది ఎమ్మెల్యేల మద్దతుతో కొలువుదీరనున్న సర్కార్

తమిళనాడు రాజకీయాల్లో కొత్త అధ్యాయం మొదలుకానుంది. నటుడి నుంచి రాజకీయ నేతగా మారిన సి. జోసెఫ్ - మిగతా 2 లో

# డెహ్రాడూన్‌లో ఘోర ప్రమాదం

అనకాపల్లికి చెందిన ఆర్మీ జవాన్ దుర్మరణం

- విధి నిర్వహణలో ఆర్మీ నాయక్ రాపేటి పూర్ణచంద్రశేఖర్ కన్నుమూత
- ప్రమాదంలో నాగాలాండ్‌కు చెందిన మరో సైనికుడు కూడా మరణం
- నెలన్నర క్రితమే కుటుంబాన్ని డెహ్రాడూన్‌కు మార్చిన పూర్ణచంద్రశేఖర్
- స్వగ్రామం వెంకుపాలెంలో విషాదంలో మునిగిన కుటుంబ సభ్యులు



విధి నిర్వహణలో జరిగిన ఘోర ప్రమాదంలో భారత సైన్యానికి చెందిన ఓ తెలుగు జవాన్ ప్రాణాలు కోల్పోయారు. అనకాపల్లి మండలం వెంకుపాలెం గ్రామానికి చెందిన రాపేటి పూర్ణచంద్రశేఖర్ (37) శుక్రవారం రాత్రి డెహ్రాడూన్‌లో మరణించారు. ఆయన ఆర్మీలో నాయక్‌గా పనిచేస్తున్నారు. - మిగతా 2 లో

## ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగిస్తాం

కీలక దశకు చర్చలు.. వెల్లడించిన రష్యా అధ్యక్షుడు పుతిన్



నాలుగేళ్ల క్రితం ప్రారంభమైన రష్యా--ఉక్రెయిన్ యుద్ధం ముగింపు దశకు చేరుకున్నట్లు కనిపిస్తోంది. త్వరలోనే ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగిస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రకటించారు. శనివారం రష్యాలోని మాస్కోలో జరిగిన విక్టరీ డే సెలబ్రేషన్స్‌లో పుతిన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్ యుద్ధంపై కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే ఉక్రెయిన్ యుద్ధం ముగిసే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ దిశగా చర్చలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఉక్రెయిన్‌తో శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ యుద్ధం ముగించేందుకు యురోపియన్ యూనియన్‌తో కూడా చర్చలు జరుపుతానని పుతిన్ వెల్లడించాడు. ఈయూ అండతోనే ఉక్రెయిన్.. రష్యాపై యుద్ధం చేస్తున్న సంగతి తెలిసిందే. - మిగతా 2 లో

## తెలంగాణలో రూ. 9,400 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ప్రధాని మోదీ



- ప్రధాని మోదీ చేతుల మీదుగా తెలంగాణలో రూ. 9,400 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభం
- జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, టెక్స్‌టైల్ పార్కుకు శంకుస్థాపన
- భారత్ 'రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్' వేగంతో దూసుకెళ్తోందన్న ప్రధాని మోదీ
- ఈ ప్రాజెక్టులతో కనెక్టివిటీ మెరుగుపడి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని హామీ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా తెలంగాణలో సుమారు రూ. 9,400 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు - మిగతా 2 లో

# మోదీ పెద్ద మనసు కలవారని వాళ్లు చెబుతుంటారు

### ఆ పెద్ద మనసుతో సహకరించండి: మోదీకి రేవంత్ విజ్ఞప్తి

- తెలంగాణ అభివృద్ధికి ప్రధాని మోదీ సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి వినతి
- గుజరాత్ మోడల్ నిర్మాణంలో మన్మోహన్ సింగ్ సహకరించినట్టే తనకు మద్దతివ్వాలని విజ్ఞప్తి
- 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దుతామని హామీ
- రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రాజెక్టులపై ప్రత్యేకంగా సమీక్షించాలని మనవి



2లో

తెలంగాణ అభివృద్ధికి, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా హెచ్ఐసీసీలో జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి హిందీలో ప్రసంగించి అందరి దృష్టిని ఆకర్షించారు. దేశాభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేస్తామని స్పష్టం చేస్తూనే, తెలంగాణ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలను ప్రధాని ముందుంచారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడూ మోదీ చాలా పెద్ద మనసున్న వారని చెబుతుంటారు, ఆ పెద్ద మనసుతో తెలంగాణ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని మోదీని రేవంత్ కోరారు. దేశ ప్రగతికి సంబంధించిన విషయాల్లో రాజకీయాలు చేయబోమని, వికసిత్ భారత్ నిర్మాణంలో తెలంగాణను భాగస్వామిని చేస్తామని ఆయన ప్రధానికి

## 36 గంటలైనా బండి కుమారుడిపై చర్యలు ఎందుకు తీసుకోలేదు

రేవంత్‌ను నిలదీసిన హరీశ్‌రావు



- అలాగే కేంద్రమంత్రి బండి సంజయ్‌ను వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్
- 36 గంటలు గడుస్తున్నా నిందితులపై ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని

కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు నమోదు చేయడంలో పోలీసుల జాప్యంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ - మిగతా 2 లో

అఖండ భూమి

సోమవారం 11-05-2026

## ప్రధాని మోదీ మా ఇంటికి రానుండడం ఎంతో ప్రత్యేకం

మొదటిపేజీ తరువాయి - ఈ మధ్యాహ్నం చంద్రబాబు నివాసానికి వెళ్లి ఆయనతో మర్యాదపూర్వకంగా సమావేశం కానున్నారు. ఇరువురు తాజా రాజకీయ అంశాలపై చర్చించుకోనున్నారు. ఎంతో బిజీ షెడ్యూల్ లోనూ మిత్రపక్ష నేత అయిన చంద్రబాబును మోదీ కలవనుండడం ప్రాధాన్యత సంతరించుకుంది. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ప్రధాని మోదీతో భేటీ కానుండడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. "గౌరవనీయులైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు ఈరోజు మా నివాసానికి వస్తుండడం, ఆయనకు మేం స్వాగతం పలకనుండడం మాకు ఎంతో గౌరవంగా, ఆనందంగా ఉంది. ఇది మా కుటుంబానికి నిజంగా ఒక ప్రత్యేకమైన, చిరస్మరణీయమైన క్షణం" అని చంద్రబాబు తన పోస్టులో పేర్కొన్నారు. కాగా, ప్రధాని మోదీ తన తెలంగాణ పర్యటనలో భాగంగా ఈ సాయంత్రం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే భారీ బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఇటీవల బెంగాల్‌లో విజయం సాధించిన ఉత్సాహంతో ఉన్న బీజేపీ, ఇప్పుడు తెలంగాణపై పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని నిర్ణయించింది. అందుకోసం ప్రధాని సభ ద్వారా శ్రీకారం చుట్టాలని కమలనాథులు భావిస్తున్నారు.

## ఈ 'మామ' మీకు అన్ని విధాలా మంచి చేస్తాడు

మొదటిపేజీ తరువాయి - చేసిన అనంతరం ఆయన ప్రసంగించారు. "యువత నాకు అండగా నిలిచింది. ఈ విజయ్ 'మామ' మీకు అన్నివిధాలా మంచి చేస్తాడు. మీరే నా ప్రాణం" అని ముఖ్యమంత్రి తన తొలి ప్రసంగంలో పేర్కొన్నారు. నేను మీ ఇంట్లో కుటుంబ సభ్యుడినని, అన్నలా, తమ్ముడిలా ఉంటానని హామీ ఇచ్చారు. నేను మీ అందరివాడినని వ్యాఖ్యానించారు. తనకు ఓటు వేసి గెలిపించినందుకు యావత్ తమిళ ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ ముఖమే విజయ్ ముఖమని వ్యాఖ్యానించారు. టీవీకే కార్యకర్తలు లేకుంటే తాను ఇక్కడ లేనని విజయ్ అన్నారు. ఎవరికీ తెలియకుండా చీకటి రాజకీయాలు చేయబోనని, ఏది ఉన్నా నేరుగా మాట్లాడుతానని తెలిపారు. అన్నీ నేర్చుకోవడానికి తనకు సమయం ఇవ్వాలని కోరారు. తన ప్రభుత్వంలో ఒకటే పవర్ సెంటర్ ఉంటుందని హామీ ఇచ్చారు. మహిళలను కాపాడటమే తమ ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై త్వరలో శ్వేతపత్రం విడుదల చేస్తామని వెల్లడించారు. తనకు ఆకలి, పేదరికం తెలుసునని వ్యాఖ్యానించారు. రాజకీయాల్లోకి వస్తే మేం చూసుకుంటామని ప్రజలు తనను ప్రేమగా పిలిచారని అన్నారు. నేను దేవదూతనేమీ కాదని సాధారణ కుటుంబం నుంచే వచ్చానని పేర్కొన్నారు. ఆలోచిస్తాం, అది చేస్తాం, ఇది చేస్తామని చెప్పమని హామీ ఇచ్చారు. ఏది సాధ్యమో అదే చేస్తామని అన్నారు.

## డెహ్రాడూన్‌లో ఘోర ప్రమాదం

మొదటిపేజీ తరువాయి - ఈ ఘటన ఆయన స్వగ్రామంలో, కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం, శుక్రవారం రాత్రి పూర్ణచంద్రశేఖర్ ట్రక్కులో విధులకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఒక చోట ఆర్చి ఒక్కసారిగా కూలిపోవడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. ఈ దుర్ఘటనలో నాగాలాండ్‌కు చెందిన మరో సైనికుడు కూడా మరణించినట్లు సమాచారం. అయితే, ప్రమాదం జరిగిన తీరుపై సైన్యం నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. పూర్ణచంద్రశేఖర్‌కు భార్య గ్రేసి, ఐదేళ్ల కుమారుడు, రెండేళ్ల కుమార్తె ఉన్నారు. కేవలం నెలన్నర క్రితమే ఆయన తన కుటుంబాన్ని డెహ్రాడూన్‌కు తీసుకెళ్లారు. ఇంతలోనే ఈ విషాదం జరగడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. జనసేన నియోజకవర్గ ఇన్ చార్జి భీమరశెట్టి రామకృష్ణ వెంకటపాలెంలోని ఆయన నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ డెహ్రాడూన్ లోని ఆర్మీ ఉన్నతాధికారులతో మాట్లాడారు. జవాన్ భౌతిక కాయాన్ని స్వగ్రామానికి తరలించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ వార్త తెలియగానే వెంకుపాలెం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## తమిళనాడులో మిత్రుడికి కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచింది

మొదటిపేజీ తరువాయి - పొడిచిందని ప్రధాని నరేంద్రమోదీ ఆరోపించారు. అధికారం కోసం ఎంతోకాలంగా కలిసి ఉన్న మిత్రుడిని వదిలేసిందని అన్నారు. బెంగళూరులోని హెచ్ఏఎల్ విమానాశ్రయం సమీపంలో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అవకాశవాద రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు. డీఎంకేతో పొత్తు పెట్టుకోవడం వల్లే కాంగ్రెస్ ఎన్నోసార్లు సంక్షోభాల నుంచి బయటపడిందని పేర్కొన్నారు. 2014కు ముందు పదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం డీఎంకే వల్లే మనుగడ సాగించిందని అన్నారు. అలాంటి పార్టీని కష్ట సమయంలో వదిలేసిందని ఆరోపించారు. అధికారంపై ఉన్న దురాశతో స్టాలిన్‌ను వదిలి, టీవీకేతో చేతులు కలిపిందని దుయ్యబట్టారు. అధికారం కోసం దొరికిన తొలి అవకాశంలోనే మిత్రుడిని మోసం చేసిందని విమర్శించారు. రాజకీయంగా తన ఉనికిని నిలుపుకోవడానికి కాంగ్రెస్ ఎంతటి నీచరాజకీయానికైనా దిగజారుతుందని వ్యాఖ్యానించారు. అందుకే 40 ఏళ్ల క్రితం 400కు పైగా సీట్లున్న కాంగ్రెస్ ఇప్పుడు 100 సీట్లను కూడా సాధించలేకపోతోందని అన్నారు. ఓటమిని కూడా ఒప్పుకోలేనంత అహంకారం కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలకు ఉందని విమర్శించారు. ప్రతి దానికి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ సంస్థలను నిందించడం అలవాటుగా మారిందని విమర్శించారు. కర్ణాటకలో అంతర్గత విబేధాల కారణంగా సుపరిపాలన అందించడంలో కాంగ్రెస్ విఫలమవుతోందని అన్నారు. గత మూడేళ్లలో ఇక్కడి ప్రభుత్వానికి అంతర్గత కలహాలను పరిష్కరించుకోవడంతోనే సరిపోయిందని అన్నారు. ప్రస్తుత సీఎం ఎంతకాలం కొనసాగుతారు లేదా మరో నాయకుడికి అవకాశం వస్తుందా కూడా చెప్పలేని పరిస్థితుల్లో ఉందని అన్నారు. సరైన అజెండా లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత వస్తోందని దుయ్యబట్టారు. దేశ ప్రజల్లో ఆ పార్టీకి ఆదరణ తగ్గిపోతోందని అన్నారు. సురక్షిత పాలన, అభివృద్ధి కోసం దేశ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు. అందుకే ఇటీవల జరిగిన పశ్చిమ బెంగాల్, అసోం ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి పట్టం కట్టారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ం

## విజయ్ ప్రమాణ స్వీకారానికి రాహుల్ గాంధీ

మొదటిపేజీ తరువాయి - విజయ్ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా నేడు (మే 10) ప్రమాణ స్వీకారం చేయనున్నారు. చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ హాజరుకానుండటంతో దీనికి జాతీయ స్థాయిలో ప్రాధాన్యం ఏర్పడింది. రాహుల్ గాంధీ ఉదయం 8:40 గంటలకు విమానంలో చెన్నై చేరుకుంటారని అధికారిక వర్గాలు తెలిపాయి. ఆయన పర్యటన, ప్రమాణ స్వీకార కార్యక్రమం నేపథ్యంలో నగరంలోని కీలక ప్రాంతాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్, విజయ్ చేత ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయిస్తారు. ఈ కార్యక్రమానికి పలువురు జాతీయ, ప్రాంతీయ రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యే అవకాశం ఉంది. ఇటీవల జరిగిన 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ నేతృత్వంలోని 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) అతిపెద్ద పార్టీగా అవతరించింది. అయితే, 234 స్థానాలున్న అసెంబ్లీలో ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన సాధారణ మెజారిటీ (118) మాత్రం సాధించలేకపోయింది. దీంతో ఎన్నికల ఫలితాల వెంటనే కాంగ్రెస్ పార్టీ విజయ్‌కు మద్దతు ప్రకటించింది. కమ్యూనిస్టు పార్టీలు, విడుతలై చిరుతైగల్ కట్చి (వీసీకే), ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయూఎంఎల్) కూడా బేషరతుగా మద్దతు తెలిపాయి. మిత్రపక్షాల మద్దతుతో టీవీకే కూటమి బలం 120కి చేరడంతో, ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా గవర్నర్ అర్లేకర్, విజయ్‌ను అధికారికంగా ఆహ్వానించారు. విజయ్‌తో పాటు కొద్దిమంది మంత్రులుగా ప్రమాణం చేసే అవకాశం ఉందని, పూర్తిస్థాయి మంత్రివర్గాన్ని తర్వాత విస్తరించవచ్చని తెలుస్తోంది.

## మోదీ పెద్ద మనసు కలవారని వాళ్లు చెబుతుంటారు

మొదటిపేజీ తరువాయి - హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం కేవలం కేంద్ర ప్రభుత్వానిది కాదని, ఇది తెలంగాణ అభివృద్ధి ఉత్సవమని రేవంత్ రెడ్డి అన్నారు. "ప్రధాని మోదీ వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని ప్రకటించిన రోజే, దానికి అనుగుణంగా మేం 'తెలంగాణ రైజింగ్ 2047' పాలసీ డాక్యుమెంట్‌ను విడుదల చేశాం. దేశాన్ని 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్న మీ కలను సాకారం చేయడంలో తెలంగాణ 10% వాటాను అందిస్తుంది. దేశ జనాభాలో 3% కంటే తక్కువ ఉన్నప్పటికీ, దేశ జీడీపీలో 5% వాటాను తెలంగాణ అందిస్తోంది. రానున్న రోజుల్లో దీన్ని 10 శాతానికి పెంచడమే మా లక్ష్యం" అని వివరించారు. ఈ లక్ష్య సాధన కోసం ఒక ఆసక్తికరమైన పోలికను ప్రధాని ముందుంచారు. "గతంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు, మీరు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆనాడు మీ 'గుజరాత్ మోడల్'కు ఆయన సహకరించారు. ఇప్పుడు మీరు ప్రధానిగా ఉండగా, నేను ముఖ్యమంత్రిగా ఉన్నాను. రాష్ట్ర ప్రజలు నాపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. రానున్న పదేళ్లలో 'తెలంగాణ మోడల్' నిర్మించి, 2034 నాటికి రాష్ట్రాన్ని 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనికి మీ ఆశీస్సులు, సహకారం ఎంతో అవసరం" అని రేవంత్ విజ్ఞప్తి చేశారు. దేశానికి ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్ నగరాలు గ్రోత్ ఇంజన్ల వంటివని, ఈ నగరాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ నగరాల నుంచి వచ్చే అభివృద్ధి ప్రతిపాదనలకు సత్వరమే అనుమతులు ఇచ్చేందుకు ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ)లో ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ లేదా సింగిల్ విండో వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు.తెలంగాణకు అత్యంత కీలకమైన రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో రైలు విస్తరణ, మూసీ నది సుందరీకరణ, ఫ్యూచర్ సిటీ రేడియల్ రోడ్లు, హైదరాబాద్-మచిలీపట్నం పోర్టు మధ్య 12 లైన్ల ఎక్స్‌ప్రెస్ హైవే, రైల్వే లైన్ వంటి పెండింగ్ ప్రాజెక్టులను సీఎం రేవంత్ ప్రస్తావించారు. "ఈ ప్రాజెక్టులపై చర్చించేందుకు తెలంగాణ కోసం ఒక రెండు గంటల సమయం కేటాయించి ప్రత్యేక సమీక్ష నిర్వహించండి. మా ప్రతిపాదనలన్నింటినీ మీ ముందు ఉంచుతాం" అని కోరారు.

# తెలంగాణలో రూ. 9,400 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి - శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ, పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

**ప్రధాని ప్రారంభించిన, శంకుస్థాపన చేసిన కీలక ప్రాజెక్టుల వివరాలు ఇవి:** హైదరాబాద్-పనాజీ ఎకనామిక్ కారిడార్: ఇందులో భాగంగా సూరారం నుంచి మహబూబ్‌నగర్ వరకు రూ. 3,180 కోట్లతో 84 కిలోమీటర్ల మేర నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులు. కాజీపేట-విజయవాడ మల్టీ-ట్రాకింగ్: ఈ ప్రాజెక్టులో భాగంగా రూ. 1,200 కోట్లతో నిర్మించిన 118 కిలోమీటర్ల రైల్వే లైన్లను జాతికి అంకితం చేశారు. కాజీపేట రైల్ అండర్ బైపాస్: కాజీపేట జంక్షన్‌లో రైళ్ల రాకపోకలను సులభతరం చేసేందుకు రూ. 2,300 కోట్లతో నిర్మించిన 21 కిలోమీటర్ల బైపాస్‌ను ప్రారంభించారు. గ్రీన్‌ఫీల్డ్ పీఓఎల్ టెర్మినల్: మల్కాపూర్‌లో ఇండియన్ ఆయిల్ ఆధ్వర్యంలో నిర్మించిన గ్రీన్‌ఫీల్డ్ పెట్రోలియం, ఆయిల్, లూబ్రికెంట్స్ (పీఓఎల్) టెర్మినల్‌ను ప్రారంభించారు.

### పీఎం మిత్ర పార్క్:

వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో రూ. 1,700 కోట్లతో ఏర్పాటు చేయనున్న పీఎం మిత్ర పార్కుకు శంకుస్థాపన చేశారు.

### ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగం

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. "నేటి భారత్ 'రిఫార్మ్స్ ఎక్స్‌ప్రెస్' మీద నడుస్తోంది. అదే సమయంలో ఆధునిక మౌలిక సదుపాయాలను కూడా వేగంగా నిర్మిస్తోంది. ఈ రోజు శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులు వేలాది ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తాయి, తెలంగాణ కనెక్టివిటీని మరింత బలోపేతం చేస్తాయి" అని మోదీ అన్నారు. "ఒకప్పుడు ప్రపంచంలో భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నప్పుడు, మన టెక్స్‌టైల్ పరిశ్రమ కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు వరంగల్‌లోని పీఎం మిత్ర పార్క్ దేశంలో టెక్స్‌టైల్ విప్లవాన్ని వేగవంతం చేస్తుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు. "గత 12 ఏళ్లుగా ఆధునిక కనెక్టివిటీకి మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. రోడ్లు, రైల్వేలు, విమానాశ్రయాలు... ఇలా ప్రతి రవాణా మార్గంపై అపూర్వమైన పెట్టుబడులు పెడుతున్నాం. గత 11 ఏళ్లలో తెలంగాణలో జాతీయ రహదారుల నెట్‌వర్క్ రెట్టింపు అయింది. కేవలం జాతీయ రహదారుల కోసమే సుమారు రూ. 1.75 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టాం" అని వివరించారు. రైల్వే బడ్జెట్‌పై మాట్లాడుతూ, "ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రైల్వే బడ్జెట్ రూ. 1,000 కోట్ల కంటే తక్కువగా ఉండేది. కానీ నేడు ఒక్క తెలంగాణకే ఈ ఏడాది రూ. 5,500 కోట్ల బడ్జెట్ కేటాయించాం. ప్రస్తుతం రాష్ట్రంలో రూ. 50,000 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి" అని తెలిపారు. ప్రపంచంలో ఇంధన భద్రత ప్రాముఖ్యత పెరిగిందని, అందుకే తమ ప్రభుత్వం దీనిపై భారీగా పెట్టుబడులు పెడుతోందని చెప్పారు. సౌరశక్తిలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామి దేశాల్లో ఒకటిగా నిలిచిందని అన్నారు. "ఈ మౌలిక సదుపాయాల కోసం కేంద్ర ప్రభుత్వం వేల కోట్లు పెట్టుబడి పెడుతోంది. ఇది తెలంగాణ యువతకు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది. తెలంగాణలోని ప్రతి కుటుంబ సభ్యుని కలలను నెరవేర్చడానికి కేంద్ర ప్రభుత్వం మరింత వేగంతో పని చేస్తుందని హామీ ఇస్తున్నాను" అని ప్రధాని తన ప్రసంగాన్ని ముగించారు.

# నాడు పీకలు కోసి.. నేడు నీతులు మాట్లాడటమా?

మొదటిపేజీ తరువాయి - ఉందని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వారి ఉత్తర కుమార ప్రగల్భాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఆదివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను, ప్రస్తుత కూటమి ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు.

### వైద్య రంగంలో వాస్తవాలు ఇవి

ఓ స్వయం ప్రకటిత మేధావి రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు తామే కట్టామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆర్ అని, ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు 22 మెడికల్ కాలేజీలు నిర్మించారని గుర్తు చేశారు. ప్రతిష్టాత్మక ఎయిమ్స్‌ను ఏపీకి తీసుకొచ్చింది చంద్రబాబే అయితే, దానికి ఐదేళ్ల పాటు కనీసం తాగునీరు కూడా ఇవ్వని నీచ చరిత్ర జగన్ రెడ్డిదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎయిమ్స్‌కు కృష్ణా జలాలను అందించిన ఘనత తమదేనని స్పష్టం చేశారు. "ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చడం తప్ప జగన్ చేసిందేమిటి? రూ.8,480 కోట్ల అంచనాతో 17 కాలేజీల నిర్మాణానికి కేంద్రం నిధులు మినహా రాష్ట్రం నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు" అని ఆరోపించారు. ప్రభుత్వ భాగస్వామ్యంతో పనులు ఆలస్యమవుతాయనే ఉద్దేశంతోనే ప్రపంచవ్యాప్తంగా ఆమోదం పొందిన పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానాన్ని ఎంచుకున్నామన్నారు. ఈ విధానం ద్వారా రెండేళ్లలో 2500 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి తేవడమే లక్ష్యమన్నారు. పీపీపీ ఆసుపత్రుల్లో 70 శాతం పడకలు ఎన్టీఆర్ వైద్య సేవ, ఆయుష్మాన్ భారత్ లబ్ధిదారులకు కేటాయించి పేదలకు ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు.

### విద్యా వ్యవస్థను ధ్వంసం చేశారు

జగన్ రెడ్డి హయాంలో విద్యా రంగం పూర్తిగా నాశనమైందని కొల్లు రవీంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. 2014-19 మధ్య విద్యా ప్రమాణాల్లో మూడో స్థానంలో ఉన్న ఏపీ, 2019-24 నాటికి 19వ స్థానానికి పడిపోయిందని విమర్శించారు. "ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ నిర్వహించలేదు. వేలాది స్కూళ్లను మూసివేసి గ్రామీణ విద్యార్థులను చదువుకు దూరం చేశారు. పదో తరగతి ఉత్తీర్ణత 62 శాతానికి పడిపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చాక దాన్ని 85 శాతానికి పెంచిన ఘనత నారా లోకేశ్‌ది. అధికారంలోకి రాగానే 16 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశాం" అని తెలిపారు. జగన్ పాలనలో విద్యార్థులు కనీసం అంకెలు, అక్షరాలు కూడా గుర్తించలేని స్థితికి దిగజారారని 'అసర్' సంస్థ నివేదికను ఉటంకించారు. నాడు-నేడు పేరుతో రంగులేసుకుని వేల కోట్లు దిగమింగారని, ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టి వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని మండిపడ్డారు.

### ఆస్తులు తాకట్టు పెట్టింది మీరు కాదా?

పీపీపీ పేరుతో ఆస్తులు దోచిపెడుతున్నారంటూ వైసీపీ చేస్తున్న విమర్శలను రవీంద్ర తిప్పికొట్టారు. రాష్ట్ర ఆస్తులను, చివరికి తాగుబోతులను కూడా తాకట్టు పెట్టి అప్పులు తెచ్చిన ఘనత జగన్‌దేనని ఆరోపించారు. గంగవరం, కాకినాడ, కృష్ణపట్నం పోర్టులను ప్రైవేటుకు కట్టబెట్టారని, అమరావతి భూములను తాకట్టు పెట్టారని గుర్తు చేశారు. ఒక్క విశాఖలోనే కలెక్టరేట్‌తో సహా 13 కీలక ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి రూ.1600 కోట్లు అప్పు చేశారని, దీనిని ప్రజాధనం దుర్వినియోగం అంటారని అన్నారు.

### వ్యవస్థల విధ్వంసం, అరాచక పాలన

జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో వ్యవస్థల విధ్వంసం తప్ప రాష్ట్రానికి చేసిందేమీ లేదని మంత్రి అన్నారు. ప్రజావేదిక కూల్చివేతతో మొదలుపెట్టి, అమరావతిని చంపి, పోలవరాన్ని నాశనం చేశారని విమర్శించారు. బడుగు బలహీన వర్గాలపై దాడులు, ప్రశ్నించిన వారిపై హత్యలతో రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేశారని ఆరోపించారు. మద్యంపై వేల కోట్లు దండుకుని, ఆ ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టారని అన్నారు. చివరికి ఆంధ్రుల హక్కు అయిన విశాఖ ఉక్కును అమ్మేయడానికి కూడా ప్రయత్నించిన నీచుడు జగన్ అని, ఈ దుర్మార్గాలను నాటి సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యమే బట్టబయలు చేశారని పేర్కొన్నారు. "చిన్నప్పుడు చదువుకున్న శాకాహారిగా మారిన మొసలి కథలా వైసీపీ నేతల కబుర్లు ఉన్నాయి. అడుగడుగునా అరాచకాలకు పాల్పడి ఇప్పుడు నీతులు చెప్పడం సిగ్గుచేటు" అని కొల్లు రవీంద్ర తీవ్రంగా విమర్శించారు.

# ఏపీలో టీడీపీ కోసం పనిచేసి ఇప్పుడు విజయ్ క్యాబినెట్ లో మంత్రి అయింది ఎవరీ కీర్తన?

మొదటిపేజీ తరువాయి - తెలుగుదేశం పార్టీ విజయానికి తెరవెనుక వ్యూహాలు రచించిన ఓ యువతి, ఇప్పుడు ఏకంగా తమిళనాడు మంత్రివర్గంలో చోటు దక్కించుకున్నారు. రాజకీయ వ్యూహకర్త స్థాయి నుంచి మంత్రిగా ఆమె ఎదిగిన తీరు అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. ఆమే ఎస్. కీర్తన (29). దళపతి విజయ్ నేతృత్వంలోని 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) ప్రభుత్వం కొలువుదీరిన వేళ, ఆయన కేబినెట్‌లో చోటు దక్కించుకున్న అతి పిన్న వయస్కురాలిగా, ఏకైక మహిళగా కీర్తన చరిత్ర సృష్టించారు. విరుదునగర్ జిల్లాలోని 'భారత బాణసంచా రాజధాని'గా పేరుగాంచిన శివకాశీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి, ఆరు దశాబ్దాల చరిత్రలో ఆ స్థానం నుంచి ఎన్నికైన తొలి మహిళగా నిలిచారు. విరుదునగర్ జిల్లాలో 1996లో పుట్టిన కీర్తన, తన ప్రాథమిక విద్యాభ్యాసాన్ని ప్రభుత్వ తమిళ మీడియం పాఠశాలలో పూర్తి చేశారు. ఆ తర్వాత మదురై కామరాజ్ యూనివర్సిటీ అనుబంధ కళాశాల నుంచి బీఎస్సీ మ్యాథమెటిక్స్‌లో పట్టా పొందారు. ఉన్నత చదువులపై ఆసక్తితో పుదుచ్చేరి యూనివర్సిటీలో చేరి 2019లో ఎంఎస్సీ స్టాటిస్టిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు. చదువులో చురుగ్గా ఉండే ఆమె, ప్రజా జీవితంపై ఆసక్తితో రాజకీయ వ్యూహరచన రంగంలోకి అడుగుపెట్టారు. రాజకీయాల్లోకి రాకముందు కీర్తన, ఐప్యాక్ (ఞూాజ) మరియు షోటైమ్ కన్సల్టింగ్ వంటి ప్రఖ్యాత పొలిటికల్ కన్సల్టెన్సీ సంస్థల్లో డిజిటల్ క్యాంపెయిన్ స్ట్రాటజిస్ట్‌గా పనిచేశారు. ఈ క్రమంలో ఆమె దేశంలోని పలువురు అగ్రశ్రేణి నాయకులతో కలిసి పనిచేసే అవకాశం దక్కించుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు దేశం పార్టీ (ఞూ), పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ (ఎవీజ), తమిళనాట ద్రవిడ మున్నేత్ర కజగం (ఐవీఖ) వంటి బలమైన పార్టీల ఎన్నికల వ్యూహరచనలో పాలుపంచుకున్నారు. ఈ అనుభవంతో ముఖ్యమంత్రులు స్టాలిన్, మమతా బెనర్జీ, చంద్రబాబు నాయుడు వంటి నేతల పనితీరును దగ్గర నుంచి గమనించారు. ఈ అనుభవమే పాలన, అధికార యంత్రాంగం, బ్యూరోక్రసీ పనితీరుపై తనకు లోతైన అవగాహన కల్పించిందని ఆమె ఒక సందర్భంలో తెలిపారు. కీర్తన బహుభాషా కోవిదురాలు. తమిళం, ఇంగ్లీషు, హిందీ, తెలుగుతో పాటు మరో భాషలో అనర్గళంగా మాట్లాడగలరు. బహుళ భాషలు నేర్చుకోవడం వల్ల వివిధ రాష్ట్రాల్లో పనిచేయడానికి, ప్రజలతో నేరుగా మమేకమవడానికి ఎంతో సహాయపడిందని ఆమె అన్నారు. ముఖ్యంగా, విజయ్ సందేశాన్ని దేశవ్యాప్తంగా ఎక్కువ మందికి చేరవేయాలనే ఉద్దేశంతోనే హిందీ మాట్లాడాలని నిర్ణయించుకున్నట్లు ఆమె వివరించారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో శివకాశి నియోజకవర్గం నుంచి బరిలోకి దిగిన కీర్తన, 68,709 ఓట్లు సాధించి సంచలన విజయం నమోదు చేశారు. తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి అశోకన్‌పై 11,670 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ విజయంతో ఆమె 70 ఏళ్ల శివకాశి చరిత్రలో గెలిచిన మొట్టమొదటి మహిళా ఎమ్మెల్యేగా నిలిచారు. శివకాశిలో ప్రచారం సందర్భంగా ఆమె తెలుగులోనూ ప్రసంగించడం విశేషం. తన రాజకీయ ప్రవేశంపై కీర్తన మాట్లాడుతూ, "టీవీకే పార్టీ అందరికీ అందుబాటులో ఉండే ఒక వేదిక. నాకు రాజకీయ నేపథ్యం గానీ, డబ్బు నేపథ్యం గానీ లేదు. అయినా ఈ రోజు నేను ఇక్కడ ఉన్నానంటే కారణం ప్రజాసేవ చేయాలనే సంకల్పమే. ఆ ఉద్దేశం ఉన్న ఎవరికైనా ఇక్కడ స్వాగతం ఉంటుంది" అని వ్యాఖ్యానించారు. యువతకు, మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తున్న కీర్తన ప్రస్థానం, తమిళనాడు రాజకీయాల్లో నూతన మార్పులకు సంకేతంగా నిలుస్తోంది.

# ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగిస్తాం

మొదటిపేజీ తరువాయి - ఈ సందర్భంగా యురోపియన్ యూనియన్ (ఈయూ)తో చర్చల కోసం జర్మనీ మాజీ ఛాన్స్‌లర్ గెర్హార్డ్ ష్రోడెర్ పేరును పుతిన్ సూచించారు. ఈ చర్చల ద్వారా ఈయూతో రక్షణ ఒప్పందం కుదుర్చుకుంటామన్నారు. ఇటీవలే అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో కూడా పుతిన్ చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌తో కాల్పుల ఒప్పందానికి అంగీకరించారు. అలాగే, రెండు దేశాల మధ్య 1,000 మంది సైనిక ఖైదీల అప్పగింతకు కూడా అంగీకరించారు. యుద్ధం ప్రారంభమైన తర్వాత రష్యా, యుక్రెయన్ మధ్య కుదిరిన కీలక ఒప్పందం ఇది. ఈ యుద్ధం 2022, ఫిబ్రవరిలో ప్రారంభమైంది. నాలుగేళ్లైనా ఇంకా యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఈ యుద్ధంలో రష్యాకు ఉత్తర కొరియా సైన్యం కూడా సహకరించినట్లు ఆరోపణలున్నాయి. తాజాగా మాస్కోలో జరిగిన విక్టరీ పెరేడ్‌లో కొరియా సైనికులు కూడా పాల్గొనడం ఈ ప్రచారానికి బలం చేకూర్చింది.

# 36 గంటలైనా బండి కుమారుడిపై చర్యలు ఎందుకు తీసుకోలేదు




మొదటిపేజీ తరువాయి - డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయం కోసం బాధితురాలు పోలీస్ స్టేషన్‌కు వెళ్తే.. కేసు నమోదు చేయడానికి 8 గంటల సమయం ఎందుకు పట్టిందని ఆయన ప్రశ్నించారు. బండి సంజయ్ కుమారుడిపై కేసు నమోదై.. 36 గంటలు గడుస్తున్నా నిందితులపై ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర హోంమంత్రిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీల మధ్య చీకటి ఒప్పందానికి, కుమ్మక్కు రాజకీయాలకు ఇంతకంటే నిదర్శనం వేరే ఏమైనా ఉంటుందా అని ప్రశ్నించారు. పోలీసులు వెంటనే నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

### డీజీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

బండి సంజయ్ కుమారుడిని అరెస్టు చేయాలని బీఆర్ఎస్వీ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర డీజీపీ కార్యాలయం ముందు ఆదివారం మెరుపు ధర్నా చేశారు. అలాగే కేంద్రమంత్రి బండి సంజయ్‌ను వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. నిందితులపై చర్యలు తీసుకోవడంలో జాప్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపైనా వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. మరోవైపు పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌ను పలువురు మహిళలు ముట్టడించారు. బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

అఖండ భూమి

సోమవారం 11-05-2026

## పుల్లలచెరువు ఎస్సై సాంబశివరావును కలిసిన అడ్వకేట్ నేనావత్. అశోక్



**పుల్లలచెరువు మే 10 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు ఎస్సై సాంబశివరావును మార్కాపురం కోర్టు అడ్వకేట్ నేనావత్. అశోక్ నాయక్ ఆదివారం పుల్లలచెరువులో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి, భద్రతల పరిరక్షణ కోసం ఎస్సై చేపడుతున్న చర్యలను ప్రశంసించారు. బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేయాలని కోరినట్లు తెలిపారు. మార్కాపురం జిల్లా పరిధిలో ఎస్సీ, ఎస్టీలకు వారికి అవసరమైన న్యాయ సహాయాన్ని ఉచితంగా అందిస్తానన్నారు.

## మదర్స్ డే సందర్భంగా ఆధ్వర్యంలో అంధురానికి సిమంతం

అమ్మను మించిన దైవం లేదు:సాయి ట్రస్ట్ ప్రెసిడెంట్ విజయసాయికుమార్





**అనంతపురం ( ఎబి నెట్వర్క్ ) మే 10 (అఖండ భూమి న్యూస్):** సృష్టికి మూలం ఆడదేని ఆడ దానికి మాతృత్వం తోననే పరిపూర్ణత ఏర్పడుతుందని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డా విజయ సాయికుమార్ అన్నారు. ఈ దినం మదర్స్ డే పురస్కరించుకొని నగర శివారులోని రాజీవ్ కాలనీలో ఏసుక్రీస్తు ప్రార్థన మందిరంలో తల్లి కాబోయే పర్వీన్ భాను (అందురాలు)అనే మహిళకు సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయదుర్గం కు చెందిన నాగరాజు (అంధుడు) క్రిస్టియన్ కు బెంగళూరు చెందిన పర్వీన్ బాను అని ముస్లిం మహిళకు సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 29వ తేదీన 2024 సం క్రైస్తవ సంప్రదాయంతో అనుసరించి వివాహం జరిపించామని వీరి మతాలు వేరైనా అందత్వం వీరిని ఒకటి చేసినదని అని అన్నారు. భగవంతుడు సైతం తల్లి ప్రేమ పొందడానికి రామునిగా కృష్ణునిగా అవత రించారని ఆయన అన్నారు ఈరోజు వారికి సీమంతం చేయడం ఆనందంగా ఉందని దీనికి అయ్యే ఖర్చు మొత్తం మాతృమూర్తి ని రుక్మిణి నా జన్మదినం సందర్భంగా అందించారని ఆయన తెలిపారు నూతన వస్త్రాలు, స్వీట్స్ ,పండ్లు అందించి సంప్రదాయంగా సీమంత కార్యక్రమం నిర్వహించారు అనంతరం వచ్చిన వారందరికీ విందును ఏర్పాటు చేశారు అంతేకాకుండా ఐదుగురు ముత్తైదులకు కూడా ఓడి బియ్యం కార్యక్రమం మాతృ పూజ సాయి సంస్కార కేంద్రం విద్యార్థులచే కార్యక్రమాన్ని నిర్వహించారులి ఈ కార్యక్రమంలో పాస్టర్ మనోహర్ దంపతులు సాయి ట్రస్ట్ బృందరాఘవేంద్ర నక్కల నళిని చంద్రశేఖర్ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## "ఉచిత కంటి వైద్య శిబిరాన్ని" విజయ వంతం చేసినందుకు కృతజ్ఞతలు!




**పత్తికొండ మే 10 (అఖండ భూమి న్యూస్):** పత్తికొండ ప్రభుత్వ జూనియర్ కళా శాల పూర్వ విద్యార్థులు మరియు యు వ స్పందన సొసైటీ ఆధ్వర్యంలో బెంగ ళూరు చిట్టెం హనుమాన్ ప్రసాద్,చెన్నై శంకర నేత్రాలయ ఆసుపత్రి వారి సహ కారంతో గత పది రోజులుగా నిర్వహిం చిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని అంద రూ కలిసి విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని పూర్వ విద్యార్థులు అడ్వకేట్ సురేష్ కుమార్, లెక్చరర్ వీరేశప్ప తెలిపారు.ఆదివారం పత్తికొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. చదు వుకొని ఉన్నత స్థాయిలో ఉన్న వారు పుట్టిన ఊరి కోసం ఏదో ఒక విధంగా సే వా కార్యక్రమాలు చేయాలన్న దృఢ సం కల్పంతో బెంగళూరు చిట్టెం హనుమాన్ ప్రసాద్ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏ ర్పాటు చేయడం జరిగిందన్నారు.చెన్నై శంకర నేత్రాలయ ఆసుపత్రి సిబ్బంది ఉ చిత కంటి వైద్య శిబిరంలో దాదాపు 86 8 మందికి కంటి వైద్య పరీక్షలు చేశారని, ఇందులో 90 మందికి కంటి ఆపరేషన్లు చేయడం సంతోషంగా ఉందని పేర్కొ న్నారు.పత్తికొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థులు మరియు యువ స్పందన సొసైటీ సభ్యులు ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం దిగ్విజయంగా జరిగిందని,ఈ కా ర్యక్రమంలో పాల్గొన్న ప్రజలందరికీ కృత జ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ సమావేశంలో యువ స్పందన సొసై టీ అధ్యక్ష,ఉపాధ్యక్షులు సురేంద్ర, లక్ష్మ న్న, సెక్రటరీ నాగరాజు,సభ్యులు మధు, రమేష్,గిరీష్,రాజేశ్వరి,పూర్వ విద్యార్థ లు మహబూబ్ బాషా, జిలాన్, రాజు పాల్గొన్నారు.


## ప్రజాసమస్యల పరిస్కార వేదిక(మీ కోసం)సమయ మార్పిడి

ఎస్ పి హర్షవర్ధన్ రాజు.



**యర్రగొండపాలెం,ఆర్ సి ఇంచార్జ్ మే 10 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లా ప్రజలు తమ సమస్యలను పిర్యాదు చేసేందుకు పోలీస్ శాఖ వారి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక(మీ కోసం)కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం అందరికి తెలిసిందే.అయితే ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో జిల్లా ఎస్ పి హర్షవర్ధన్ రాజు ఈ కార్యక్రమం నిర్వహణ సమయ మార్పు ప్రకటించారు.వేసవి కాలంలో పగటి ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నందున మరియు వడగాల్పులు వీచుతున్న దృష్ట్యా తేది 11-05-2026 సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరగనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక(మీ కోసం) కార్యక్రమంను ఉదయం 8.00 గంటల నుండి 11.00 గంటల వరకు నిర్వహించబడునని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఒక ప్రకటనలో తెలియజేశారు.పిర్యాదు దారులు ఈ సమయ మార్పును దృష్టిలో ఉంచుకుని సద్వినియోగం చేసుకోవలసిందిగా తెలిపారు.

## వెంకటాద్రిపాలెంలో నిలువనీరు కారణంగా ప్రభలుతున్న విష జ్వరాలు



**యర్రగొండపాలెం,ఆర్ సి ఇంచార్జ్ మే 10 (అఖండ భూమి న్యూస్):** స్వచ్ఛత పరిశుభ్రత పేరుతో ఎన్నో కార్యక్రమాలకు చుడుతున్నా,అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.యర్రగొండపాలెం మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామంలో గత కొద్దీ రోజుల క్రితం కురిసిన వర్షాల కారణంగా 20 రోజులుగా నీరు నిలువ ఉండడంతో క్రీములు ప్రబలి చిన్న చిన్న పిల్లలు అనారోగ్య పాలవుతూ జ్వరాలతో ఇబ్బంది పడుతూ ఉన్నారని గ్రామప్రజలు బాధను వ్యక్తం చేశారు.సంభంధిత పంచాయతి కార్యదర్శికి పలుమార్లు పిర్యాదు చేసిన ఇంతవరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని,సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యపై చర్యలు చేపట్టి గ్రామ ప్రజల ఆరోగ్య భద్రత కల్పించాలని గ్రామప్రజలు కోరుతున్నారు.

# బెంగళూరులో కలకలం: ప్రధాని మోదీ కాన్వాయ్ వెళ్లే మార్గంలో జెలటిన్ స్టిక్స్ లభ్యం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 10 (అఖండ భూమి న్యూస్):** కర్ణాటక రాజధాని బెంగళూరులో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా భారీ భద్రతా వైఫల్యం బయటపడింది. ఆదివారం సాయంత్రం ప్రధాని కాన్వాయ్ వెళ్లాల్సిన మార్గంలో పేలుడు పదార్థాలు (జెలటిన్ స్టిక్స్) లభ్యం కావడం తీవ్ర సంచలనం సృష్టించింది.

**ఏం జరిగింది?...**

ప్రధాని మోదీ బెంగళూరు శివార్లలో నిర్వహించనున్న బీజేపీ భారీ బహిరంగ సభకు హాజరయ్యేందుకు వస్తుండగా, ఆయన కాన్వాయ్ ప్రయాణించే మార్గంలో భద్రతా బలగాలు తనిఖీలు చేపట్టాయి. ఈ క్రమంలో లికగ్గలిపురలి సమీపంలో రోడ్డు పక్కన అనుమానాస్పదంగా ఉన్న ప్యాకెట్‌ను ఒక కానిస్టేబుల్ గుర్తించారు. దానిని పరిశీలించగా అందులో లిరెండు జెలటిన్ స్టిక్స్‌లి ఉన్నట్లు తేలింది.లిఎల్పోలీసుల చర్యలు

**బాంబు స్క్వాడ్ రంగంలోకి:** సమాచారం అందిన వెంటనే బాంబు డిస్పోజల్ స్క్వాడ్ (దీణఙా) మరియు డాగ్ స్క్వాడ్ అక్కడికి చేరుకున్నాయి. ఆ పదార్థాలను స్వాధీనం చేసుకుని నిర్వీర్యం చేశారు.

**భద్రత పెంపు:** ఈ ఘటనతో అప్రమత్తమైన పోలీసులు ప్రధాని పర్యటించే ప్రాంతాలైన హెచ్ఏఎల్ హెచ్ ఏ ఎల్ గ్రౌండ్స్ మరియు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సెంటర్ పరిసరాల్లో తనిఖీలను ముమ్మరం చేశారు.

**అదుపులోకి అనుమానితుడు ..**

ఈ ఘటనకు సంబంధించి బెంగళూరులోని కోరమంగళకు చెందిన ఒక వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ప్రధాని పర్యటనకు ముందు బెదిరింపు కాల్ చేసిన నేపథ్యంలో అతడిని విచారిస్తున్నారు.

**దర్యాప్తు ముమ్మరం**

లభ్యమైన జెలటిన్ స్టిక్స్‌కు, వచ్చిన బెదిరింపు కాల్‌కు ఏమైనా సంబంధం ఉందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సాధారణంగా క్వారీ పనుల్లో వాడే ఈ స్టిక్స్ ఇక్కడికి ఎలా వచ్చాయి? ఎవరైనా కావాలని అక్కడ పెట్టారా? లేక ప్రమాదవశాత్తు జరిగిందా? అనే విషయాలపై బెంగళూరు సిటీ మరియు సౌత్ డిస్ట్రిక్ట్ పోలీసులు




సంయుక్తంగా విచారణ జరుపుతున్నారు.

# బిల్లు ధర మాత్రమే చెల్లించాలి

-గ్యాస్ సిలిండర్ల సరఫరాలో అక్రమంగా వసూల్..

-డెలివరీ బాయ్ 30 నుండి 50 అదనంగా బాదుడు..

-సామాన్య ప్రజల జేబుకు చిల్లు..

-డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళుతున్నాయో..?

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మే 10 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, గ్యాస్ సిలిండర్ల సరఫరా లో అక్రమంగా డబ్బుల వసూళ్లు సాగుతున్నాయి. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఓవైపు బిల్లులపై ఉన్న ధరకు అదనంగా చెల్లించవద్దని ఏజెన్సీల ప్రతినిధులు చెబుతున్న, ఇంటికి తీసుకొచ్చే డెలివరీ బాయ్ లు 30 నుండి 50 రూపాయల వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. అదేంటని ప్రశ్నిస్తే దురుసుగా ప్రవర్తించి సిలిండర్ ను వెనక్కు తీసుకెళ్లిపోయి ఇంటికి తాళం వేసి ఉందని నమోదు చేస్తున్నారు. మనం చెల్లించే బిల్లులోనే ఆయిల్ కంపెనీ వారు ఏజెన్సీలకు డబ్బులు చెల్లిస్తున్నారు. బిల్లు కంటే ఒక్క రూపాయి కూడా ఎక్కువగా చెల్లించవద్దని భారత్, ఇండియన్, హెచ్ పి గ్యాస్ ఏజెన్సీలు స్పష్టంగా ఆదేశాలను జారీ చేశారు.

**ఏజెన్సీలు వాడేసుకుంటున్నాయి**

గ్యాస్ ఏజెన్సీకి సదరు కంపెనీలు గోదాం నుంచి




వినియోగదారుని ఇంటి వరకు సిలిండర్ ని చేర్చి ఖాళీ సిలిండర్ ను తీసుకెళ్లినందుకు రవాణా చార్జీలు చెల్లిస్తున్నాయి. అలాంటప్పుడు ఎమ్మార్పీ కే సిలిండర్లను సరఫరా చేయాలి. అయితే కంపెనీలు ఇచ్చిన రవాణా చార్జీలను ఏజెన్సీలు వాడుకుంటున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో సిబ్బంది వినియోగదారుల నుంచి అదనంగా వసూలు చేస్తున్నారు. ఏజెన్సీలు తమకు జీతం ఇవ్వడంలేదని, వినియోగదారుల నుంచి వసూలు చేసుకోవాలంటున్నారని జీవనోపాధి కోసం చేసే కష్టానికి మాత్రమే వసూలు చేస్తున్నట్లు డెలివరీ బాయ్ లు అంటున్నారు.

**దోచుకుంటుంది ఏజెన్సీల లేక డెలివరీ బాయా**

ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో సాధారణ, సి ఎస్ ఆర్, దీపం కలిపి 55 వేల వరకు గ్యాస్ కనెక్షన్లు ఉంటాయి. ప్రతి నెల క్రమం తప్పకుండా సిలిండర్ వాడుతున్న ఒక్కొక్క వినియోగదారుడు నుంచి డెలివరీ బాయ్ 30 రూపాయల చొప్పున అయితే 1,65 వేల రూపాయలు, 50 రూపాయలు తీసుకుంటే రెండు లక్షల 75 వేల రూపాయలు అదనంగా వసూలు చేసిన డబ్బులు మొత్తం గ్యాస్ ఏజెన్సీలకా..? లేక డెలివరీ బాయ్ ల జేబులోకి వెళ్తున్నాయా అధికారులు తేల్చవలసి ఉంది.

**ఐదు కిలోమీటర్లు దాటితేనే అదనంగా తీసుకోవాలి**

గ్యాస్ సిలిండర్లకు అదనంగా వసూలు చేయవద్దని ఏజెన్సీలకు చెబుతున్నట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఐదు కిలోమీటర్ల లోపు డెలివరీ అయితే ఉచితంగా, ఐదు నుంచి 30 కిలోమీటర్లు అయితేనే ఏరియాని బట్టి డబ్బులు చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు ఉన్నాయి. గ్యాస్ ఏజెన్సీలు, డెలివరీ బాయ్ లు కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలను నీరు గారుస్తున్నారు.

## రేవంత్ రెడ్డి ఇది వింటున్నారా..!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 10 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణకు 5 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఇచ్చాం. తెలంగాణకు 6 అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌లు ఇచ్చాం. తెలంగాణ అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుంది. రాజకీయాలు మాట్లాడనని రేవంత్ అన్నారు, నేను కూడా మాట్లాడను. పదేళ్లలో గుజరాత్‌కు ఎన్ని నిధులు ఇచ్చామో తెలంగాణకు అంతే ఇచ్చేందుకు సిద్ధం. అలా చేస్తే మీకు సగం నిధులే వస్తాయి. -ప్రధాని మోడీ హెచ్ సి సిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని మోడీ శ్రీకారం. రూ.9,377 కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు. కాకతీయ టెక్స్‌టైల్స్ పార్క్‌ను ప్రారంభించిన ప్రధాని మోడీ. గుడెబల్లూర్-మహబూబ్‌నగర్ 4 లేన్ల రహదారి నిర్మాణానికి వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన ప్రధాని మోడీ. సైబరాబాద్ సామర్థ్యం అంతర్జాతీయమైనది. దేశాభివృద్ధిలో నగరం కీలకపాత్ర పోషిస్తోంది. ఈ ప్రారంభోత్సవాలతో ఉద్యోగ కల్పన జరుగుతుంది. ఉద్యోగ అవకాశాలకు హైదరాబాద్ కేంద్రంగా మారింది. వరంగల్ పీఎం మిత్ర పార్క్ ద్వారా దేశంలో టెక్స్‌టైల్స్ రంగానికి ఊతమిస్తుంది. దేశంలో రోడ్లు, రైల్వేలు, ఎయిర్‌పోర్టుల కనెక్టివిటీ పెంచేందుకు కృషి చేస్తున్నాం. -ప్రధాని మోడీ తెలంగాణలో జాతీయ రహదారులు రెట్టింపు అయ్యాయి. రేవంత్‌రెడ్డి నా మాట శ్రద్ధగా వినండి. 2014 ముందు ఏపీకి వెయ్యి కోట్ల కంటే తక్కువ రైల్వే బడ్జెట్ ఉండేది. ఇప్పుడు బడ్జెట్లో తెలంగాణకే రూ.5,500 కోట్లు రైల్వే పనులకు కేటాయించాం. రూ.15 వేల కోట్ల రైల్వే పనులు జరుగుతున్నాయి. -ప్రధాని మోడీ.

## పశ్చిమ బెంగాల్‌లో అర్ధరాత్రి భారీ పరిపాలనా మార్పులు..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 10 (అఖండ భూమి న్యూస్);** సీఎం సువేందు అధికారి బాధ్యతలు చేపట్టిన 24 గంటల్లోనే కీలక నిర్ణయాలు. 40 మందికి పైగా ఐపీఎస్ అధికారులు, జిల్లా కలెక్టర్ల బదిలీలు. రాష్ట్ర పరిపాలనా వ్యవస్థలో భారీ ప్రక్షాళన ప్రారంభమైనట్లు సంకేతాలు. పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో వేగంగా మారుతున్న పరిస్థితులు..!

## తమిళనాడు సచివాలయంలో సీఎం కుర్చీలో కూర్చున్న విజయ్..!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 10 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రిగా తొలిసారి సచివాలయంలోని సీఎం కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన విజయ్. అధికారికంగా సీఎం సీట్లో కూర్చొని పరిపాలన ప్రారంభించిన టీవీకే చీఫ్. తమిళనాడులో కొత్త రాజకీయ అధ్యాయానికి శ్రీకారం..!

## తమిళనాడు ఎమ్మెల్యేను సన్మానించిన అంచనూర్ వాసి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 10 (అఖండ భూమి న్యూస్):** తమిళనాడులో ని సెంజి అసెంబ్లీ నియోజకవర్గపు ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ ఏ . గణేష్ కుమార్ కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం అంచనూర్ వాసి, ప్రముఖ కంపెనీ సాఫ్ట్ వేర్ గుండు గోపి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. తన స్నేహితుడైన గణేష్ కుమార్ ని ఆయన అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో మరెన్నో పదవులు అధిరోహించి ప్రజల గుర్తింపును పొందాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆయనతో పాటు శ్రీనివాస ప్రభు కౌశిక్, శ్రీనివాసన్ వినాయకం, పాప వెట్రి, తంగెళ్లపల్లి వేణుగోపాల్ పాల్గొన్నారు.


## దోమకొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పిన్నెం నాగేంద్ర వర్మ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 10 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పిన్నెం నాగేంద్ర వర్మ ఎంపిక... దోమకొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా నాగేంద్ర వర్మను ఎంపిక చేస్తూ.రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ ఆదేశానుసారం నాగేంద్ర వర్మను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా ఎంపీగా చేశారు. ఈ సందర్భంగా నాగేంద్ర వర్మ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనను మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎంపిక చేసిన షబ్బీర్ అల్లికి. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకుడు ఇలియాస్ కు. జిల్లా కాంగ్రెస్. మండల కాంగ్రెస్ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

## సమ్మె విరమించిన హమాలీ కార్మికులు





**బెల్లంపల్లి మే 10(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యాడ్ హమాలీ కార్మికులు హమాలీ యూనియన్ అధ్యక్షులు గెల్లి రాజలింగు ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా సమ్మెబాట పట్టారు.పీడీఎస్ గోదాంలో వద్ల లారీలు లోడు దించుటకు గాను గత 2 రోజులుగా సమ్మె చేస్తున్నారు.ఇట్టి సమ్మె విషయమై ఆదివారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అలాగే మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు,సూచనలమేరకు బెల్లంపల్లి ఎంఆర్ఓ కృష్ణ మూర్తి,రూరల్ సీఐ.అనొక్,వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ శ్రీనివాస రావు మంచిర్యాల అసిస్టెంట్ లేబర్ కమిషనర్ దుర్గం క్రాంతి వ్యవసాయ మార్కెట్ యాడ్ ను సందర్శించారు.అనంతరం కూలీలకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని వారితో కాసేపు చర్చలు జరిపారు.అనంతరం సీఐ,ఎంఆర్ఓ లు మాట్లాడుతూ.. అమలీలలకు కార్మికులకు జిల్లాస్థాయిలో ఎలాగైతే కూలీ రేట్లు ఉన్నాయో అలాగే ఎక్కడ కూడా ఇప్పిస్తామని మాట ఇచ్చారు.తదుపరి ఆదివారశే నుండి క్వింటల్ బస్తాకు 08 రూపాలయాల చొప్పున ఇవ్వడం జరుగుతుందని తీర్మానం చేయడం జరిగింది.అనంతరం లేబర్ యూనియన్ అధ్యక్షులు గెల్లి రాజలింగు మాట్లాడుతూ. అమలీ కార్మికుల కష్టాన్ని గుర్తించి వారికీ కూలి రేట్ల విషయంలో తగు పరిస్కారం చేసినందుకు గాను హమాలీలా తరుపున అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

సోమవారం 11-05-2026

# దళితుల ఆత్మీయ బంధువు సీఎం రేవంత్ రెడ్డి...!

డిసిసి ప్రెసిడెంట్ పున్న కైలాష్ నేత





**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ మే 10 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ పట్టణంలోని యాదవ సంఘ భవనంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణకై సమీక్ష సమావేశం నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత అదక్షితన జరిగింది..ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లా ఎస్సీ సెల్ సంస్థాగత నిర్మాణ ఇంచార్జీ మందుల సూర్యకిరణ్ హాజరైనారు..ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో 5 పదవులు దళితులకు దక్కాయని ఎస్సీ వర్గీకరణతో అణగారిన వర్గాలకు న్యాయం చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దక్కిందని అన్నారు..దళితుల ఆత్మీయ బంధువుగా సీఎం రేవంత్ రెడ్డి చరిత్రలో నిలుస్తారని కొనియాడారు..దళితులను వంచించిన కేసీఆర్ ను బిఆర్ఎస్ ను ప్రజలు నమ్మబోరని 2029లో తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు..మందుల సూర్య కుమార్ మాట్లాడుతూ సంస్థాగతంగా దళిత విభాగం బలంగా ఉందని కాంగ్రెస్ కు అండగా నిలిచేది దళితులేనని అన్నారు సామాజిక న్యాయం కాంగ్రెస్ తో సాధ్యమని అన్నారు..త్వరలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా మండల గ్రామ స్థాయిలో నూతన కమిటీలు ఏర్పాటు చేస్తామని అన్నారు..ఆశవాహుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు బోడ స్వామి,బీసీ సేల్ చైర్మన్ జిల్లాపల్లి పరమేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కురుపాటి గణేష్,వేముల గోపి,పేరిక అంజయ్య, పుల్లెంల సందీప్, చింతపల్లి బాలకృష్ణ, సంజయ్,వినోద్, చిరుమర్తి ఉపేందర్, పెరిక హరిప్రసాద్, పగిళ్ల రాజు, చర్లపల్లి గౌతమ్,శ్రీను తదితరులు పాల్గొన్నారు...

# లేబర్ కోడ్ల రద్దుకై ఉద్యమం ఉధృతం చేస్తాం.సిఐటియు



**పత్తికొండ మే 10 (అఖండ భూమి న్యూస్):** భారతదేశం ప్రధాని నరేంద్ర మోడీ తీసు కువచ్చిన నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పత్తి కొండ పట్టణంలోని స్థానిక గుత్తి సర్కిల్ నందు సిఐటియు మండల కార్యదర్శి ఎం.రవిచంద్ర ఆధ్వర్యంలో లేబర్ కోడ్ల జీవోలను దగ్ధం చేసే కార్యక్రమాన్ని ఆది వారం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిథులుగా సిపిఎం.పార్టీ సిఐటి యు జిల్లా నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలను ఉధృతం చే స్తామని బ్రిటిష్ వారిని ఎదిరించి ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను నేటి ప్రభుత్వాలు 29 చట్టా లను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను విధించి పెట్టుబడిదారులకు అనుకూలం గా మార్చడం కార్మికులపై కక్ష సాధింపు చర్యగా సిఐటియు భావిస్తుందని వెంట నే నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి 29 చట్టాలను పునరుద్ధరించాలని లేనిపక్షం లో దేశవ్యాప్తంగా నిరసన ఉద్యమాల ను ఉధృతం చేసి 29 చట్టాలను పునరు ద్ధరించేంత వరకు సిఐటియు ఆధ్వర్యం లో కదం తొక్కుతామని వారు హెచ్చరిం చారు.కార్మికులు కర్షకులు కష్టజీవులు కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలపై ఉద్యమా లకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బో ర్డును పునరుద్ధరిస్తామని ఆశ అంగన్వా డీలకు జీతాలు పెంచుతామని అనేక వాగ్దానాలు చేసి అలివి కానీ ఆచరణ సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు అధికారం చేపట్టిన వెంటనే ప్రజా వ్యతిరేక విధానాలను అ వలంబిస్తున్నారని ఇలాంటి ప్రభుత్వాల విధానాలను ప్రజలకి గ్రామీణ ప్రాంతా ల్లో ఉన్న కార్మికుల రైతుల దగ్గరకు తీ సుకువెళ్లి ఎండగడతామని వారు హె చ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటి యు ఆటో కార్మిక సంఘం జయప్రకాష్ వేర్ హౌస్ గోడౌన్ హమాలి వర్కర్స్ యూనియన్ కార్యదర్శి రామాంజనే యులు అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల నాయ కురాలు సోమేశ్వరి కార్మిక సంఘం నా యకులు చంద్ర అంగన్వాడి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# 5 కోట్ల నిధులతో మూడు కీలక వంతెనలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు ,ఎంపి హరీష్ మధుర్ (బాలయోగి)




**మే 10 (అఖండ భూమి న్యూస్):** అమలాపురం నియోజకవర్గంలో ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపిస్తూ, కోనసీమ ముఖచిత్రాన్ని మార్చే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ?5 కోట్ల వ్యయంతో ఈదరపల్లి, ఇందుపల్లి మరియు బైపాస్ అయ్యప్ప స్వామి గుడి వద్ద నిర్మించనున్న మూడు నూతన వంతెనలకు గౌరవ లిఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు మరియు లిగౌరవ ఎంపీ శ్రీ గంటి హరీష్ మధుర్ (బాలయోగి) ఆదివారం ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు గారు మాట్లాడుతూ.. "గత ప్రభుత్వాలు మాటలకే పరిమితమయ్యాయి, కానీ మా కూటమి ప్రభుత్వం చేతల్లో అభివృద్ధిని చూపిస్తోంది. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ వంతెనల నిర్మాణంతో ఈ ప్రాంతంలో ట్రాఫిక్ కష్టాలు పూర్తిగా తొలగిపోతాయి. రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు మరో 10 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉంటే, ఇలాంటి అద్భుతమైన అభివృద్ధి మరెంతో సాధ్యమవుతుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు. అమలాపురం నియోజకవర్గంలోని రహదారులను కాకినాడ, రాజమండ్రి వంటి నగరాలకు దీటుగా వెడల్పు చేసి, సుందరీకరణ పనులు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ అభివృద్ధి యజ్ఞంలో ప్రజలు, నాయకులు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేస్తున్న ఈ చారిత్రాత్మక అభివృద్ధి పనులను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలని కూటమి నాయకులకు మరియు కార్యకర్తలకు సూచించారు.ముఖ్యమంత్రి లిశ్రీ నారా చంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి లిశ్రీ పవన్ కళ్యాణ్ గారి సహకారంతో నియోజకవర్గంలోని ప్రతి పల్లెను అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఎంపీ హరీష్ బాలయోగి మాట్లాడుతూ, దివంగత లోక్ సభ స్పీకర్ జి.ఎం.సి. బాలయోగి గారి ఆశయ సాధనలో భాగంగా కోనసీమ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శులు మెట్ల రమణబాబు పెచ్చెట్టి విజయలక్ష్మి ఆముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు,రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సత్తిబాబు రాజు, డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయవెంకట లక్ష్మి, చొల్లంగి సాయిబాబు, అరిగేలా నానాజీ, కంకటాల రామం, మట్టమహాలక్ష్మి ప్రభాకర్, జనసేన నాయకులు నాగ మానస, కల్వకొలను తాతాజీ, సుధా చిన్న, మాజీ ఎజూజూ బొర్రా ఈశ్వరరావు పొలమూరి ధర్మపాల్, ఆశెట్టి ఆదిబాబు, దున్నాల దుర్గ, గ్రామ కమిటీ అధ్యక్షులు గోవిందు, మల్లవరపు ప్రసాద్, ఉప్పు వెంకటేశ్వరరావు, మాడ మాదవి, భాస్కర్ల రామకృష్ణ, బత్తుల సాయి, వలవల శివరావు, మల్లిబాబు, మల్లుల పొల్లయ్య, మాకిరెడ్డి పూర్ణిమ, గెల్లా మీనాకుమారి, చింత శంకరమూర్తి, గోసంగి ఆనందరావు, కడిమి అర్జున్, కూటమి ముఖ్య నేతలు, అధిక సంఖ్యలో కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. వంతెనల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన ఎంపీ మరియు ఎమ్మెల్యే గారికి ప్రజలు ఘన స్వాగతం పలికి ధన్యవాదాలు తెలియజేశారు.

# లేబర్ కోడ్ల రద్దుకై ఉద్యమం ఉధృతం చేస్తాం.సిఐటియు



**పత్తికొండ మే10అఖండ భూమిన్యూస్:** భారతదేశం ప్రధాని నరేంద్ర మోడీ తీసు కువచ్చిన నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పత్తి కొండ పట్టణంలోని స్థానిక గుత్తి సర్కిల్ నందు సిఐటియు మండల కార్యదర్శి ఎం.రవిచంద్ర ఆధ్వర్యంలో లేబర్ కోడ్ల జీవోలను దగ్ధం చేసే కార్యక్రమాన్ని ఆది వారం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిథులుగా సిపిఎం.పార్టీ సిఐటి యు జిల్లా నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలను ఉధృతం చే స్తామని బ్రిటిష్ వారిని ఎదిరించి ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను నేటి ప్రభుత్వాలు 29 చట్టా లను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను విధించి పెట్టుబడిదారులకు అనుకూలం గా మార్చడం కార్మికులపై కక్ష సాధింపు చర్యగా సిఐటియు భావిస్తుందని వెంట నే నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి 29 చట్టాలను పునరుద్ధరించాలని లేనిపక్షం లో దేశవ్యాప్తంగా నిరసన ఉద్యమాల ను ఉధృతం చేసి 29 చట్టాలను పునరు ద్ధరించేంత వరకు సిఐటియు ఆధ్వర్యం లో కదం తొక్కుతామని వారు హెచ్చరిం చారు.కార్మికులు కర్షకులు కష్టజీవులు కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలపై ఉద్యమా లకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బో ర్డును పునరుద్ధరిస్తామని ఆశ అంగన్వా డీలకు జీతాలు పెంచుతామని అనేక వాగ్దానాలు చేసి అలివి కానీ ఆచరణ సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు అధికారం చేపట్టిన వెంటనే ప్రజా వ్యతిరేక విధానాలను అ వలంబిస్తున్నారని ఇలాంటి ప్రభుత్వాల విధానాలను ప్రజలకి గ్రామీణ ప్రాంతా ల్లో ఉన్న కార్మికుల రైతుల దగ్గరకు తీ సుకువెళ్లి ఎండగడతామని వారు హె చ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటి యు ఆటో కార్మిక సంఘం జయప్రకాష్ వేర్ హౌస్ గోడౌన్ హమాలి వర్కర్స్ యూనియన్ కార్యదర్శి రామాంజనే యులు అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల నాయ కురాలు సోమేశ్వరి కార్మిక సంఘం నా యకులు చంద్ర అంగన్వాడి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధాంతరంగా నిలిచిన రహదారి పనులు.. గిరిజనుల అవస్థలు



**జి.మాడుగుల, మే 10 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల మండలం వంతల పంచాయతీ పరిధిలోని కంచరపనుకు గ్రామానికి రహదారి సౌకర్యం లేక గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామానికి వెళ్లే రహదారి పనులు పూర్తి చేయకపోవడంతో అవస్థలు పడుతున్నారు. ఎన్ని మార్లు చెప్పిన ఫలితం లేకపోవడంతో కంచరపనుకు గ్రామస్తులు శ్రమదానంతో రహదారి పనులు చేసుకున్నారు. రహదారి మధ్యలో ఉన్న గోతులు, పెద్ద పెద్ద బండరాలను తొలగించారు. సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు పనులను మధ్యలోనే నిలిపివేయడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రహదారిపై మెటల్ కుప్పలు వేసి పనులను వదిలేయడంతో వాహన రాకపోకలు మరింత ప్రమాదకరంగా మారాయి. వర్షం పడితే రహదారి బురదమయంగా మారి గ్రామస్తులు నడిచేందుకు కూడా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. అనారోగ్య పరిస్థితుల్లో రోగులను ఆసుపత్రులకు తరలించడం కష్టంగా మారిందని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ రహదారి పూర్తయితే జీడిపగడ, నిర్మిషాల, తామరపల్లి, బంగారుమెట్ట గ్రామాలకు రాకపోకలు సులభమవుతాయని గ్రామ పెద్దలు చెబుతున్నారు. అయితే పనులు నిలిచిపోవడంతో ఆ గ్రామాల ప్రజలు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత శాఖ అధికారులు నిర్లక్ష్యం వీడి వెంటనే రహదారి నిర్మాణ పనులు పూర్తి చేసి గిరిజన గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని కంచరపనుకు గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాల సన్నాహక సమావేశం

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా...

-వారం రోజులపాటు కళాశాల స్థాయిలో వివిధ కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళిక సిద్ధం

-ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్



**బెల్లంపల్లి మే 10(అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక"99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కళాశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు నిర్వహించ తలపెట్టిన"విద్యా వారోత్సవాల "సన్నాహక సమావేశాన్ని ఆదివారం ఉదయం 10గంటలకు బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ అలాగే పీజీ కళాశాలలో నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.ఈనెల 11వ తేదీ నుంచి 17వ తేదీ వరకు వారం రోజులపాటు విద్యా వారోత్సవాలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.వారం రోజులపాటు కార్యక్రమాలు విద్యా వారోత్సవాలలో భాగంగా వారం రోజులపాటు ఏ రోజు ఏ కార్యక్రమం నిర్వహించాలో..ఏ కార్యక్రమంలో ఎవరెవరిని భాగస్వామ్యం చేయాలో...ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ అధ్యక్షతన బోధన,బోధనేతర సిబ్బంది కలిసి చర్చించారు.మినిట్ టు మినిట్ కార్యక్రమాల గురించి ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు.సోమవారం నుంచి ఏడు రోజులపాటు ప్రతీరోజు ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్,వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి,అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఎన్.ఏకాంబరం,ఎంఏ రేష్మ, అధ్యాపకులు ఎండి రఫీక్,గజెల్లి మోహన్,ఎస్.శ్రీనివాస్,డాక్టర్ దుర్గం తిరుపతి,డాక్టర్ కంబాల మురళీకృష్ణ, అల్లం తిరుపతి,డాక్టర్ కే.సమ్మక్క, కే.సునీల్ కుమార్,సూపరింటెండెంట్ పి.శ్రీనివాస్,సీనియర్ అసిస్టెంట్ ఎం.వెంకటేశ్వర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మట్టపల్లి ఆర్యవైశ్య సత్రం ప్రధాన కార్యదర్శిగా కొత్త విశ్వనాథం విజయం




**మాచవరం మే 10 (అఖండ భూమి న్యూస్):** మట్టపల్లి ఆర్యవైశ్య నిత్య అన్నదానం సత్రం నూతన కార్యవర్గం ఎన్నికలు ఆదివారం వాసవి ఆర్యవైశ్య సత్రం ఆవరణలో నిర్వహించారు . ఉత్కంఠ భరితంగా సాగిన ఈ ఎన్నికలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రానికి ఈ సంవత్సరం అధ్యక్ష పదవి ఇవ్వగా కోదాడకు చెందిన జి ప్రభాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అలాగే ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లాకు నాలుగు పదవులు కేటాయించగా వీటికి పోటీ నిర్వహించారు ప్రధాన కార్యదర్శిగా పిడుగురాళ్ల పట్టణానికి చెందిన కొత్త విశ్వనాథం, ఉపాధ్యక్షులుగా దాచేపల్లి చీదెళ్ల లక్ష్మీనారాయణ, దోగిపర్తి కొండలు, సహాయ కార్యదర్శిగా ముత్యాలంపాడు ఇమ్మిడిశెట్టి సంపూర్ణ రావు ఈ ఎన్నికల్లో విజయం సాధించారు. వీరందరికీ ప్రస్తుతం సత్రం అధ్యక్షులు మా శెట్టి బుజ్జి, అభినందనలు తెలిపారు. అలాగే పిడుగురాళ్ల వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి కనిగిరి శ్రీనివాసరావు బృందం భవనాసి యాల్లారావు కూడా వీరిని అభినందించారు అలాగే ఈ కార్యక్రమంలో పలనాడు జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు మాసెట్టి సాత్విక్ రామ్ బృందం పాల్గొన్నారు. అలాగే మాచవరం దాచేపల్లి పిడుగురాళ్ల మాచర్ల మండలాల ఆర్యవైశ్య సంఘం నాయకులు పెద్దలు పాల్గొన్నారు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిసాయని మట్టపల్లి క్షేత్ర ఆర్యవైశ్య సత్రం కమిటీ సభ్యులు తెలిపారు

# పార్టీ బలోపేతానికి కార్యకర్తలు పునరంకితం కావాలి: బొడ్డేడ ప్రసాద్

-మదర్స్ డే సందర్భంగా పార్టీ జిల్లా మహిళా అధ్యక్షులు లోచల సుజాతకు ఘన సన్మానం




**గొలుగొండ మే 10 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా మునగపాకలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం జిల్లా అధ్యక్షులు మరియు పార్లమెంటరీ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ అధ్యక్షతన జిల్లా వివిధ విభాగాల అధ్యక్షుల ముఖ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని అనుబంధ విభాగాల కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పార్టీ ఆశయాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో ప్రజల వద్దకు తీసుకెళ్లాలని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**లోచల సుజాతకు ఘన సన్మానం:** ఈ సమావేశం మాతృ దినోత్సవం సందర్భంగా జరగడంతో ఒక ప్రత్యేకత సంతరించుకుంది. పార్టీ కార్యక్రమాల్లో నిరంతరం శ్రమిస్తూ, జిల్లా మహిళా కమిటీని నిర్ణీత సమయంలోగా పూర్తి చేసిన జిల్లా వైఎస్సార్సీపీ మహిళా అధ్యక్షురాలు లోచల సుజాతను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ పాటు వివిధ విభాగాల అధ్యక్షులు కలిసి ఆమెకు దుశ్శాలువా కప్పి, మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగ అధ్యక్షులు వెంకటేష్, ఎస్.సి. సెల్ అధ్యక్షులు సురేష్, అనకాపల్లి పట్టణ యూత్ అధ్యక్షులు జాజుల రమేష్, నర్సీపట్నం నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు కొల్లు సత్యనారాయణ మరియు ఇతర వివిధ విభాగాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


అఖండ భూమి

సోమవారం 11-05-2026

## 12న విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

**ప్రత్తిపాడు, మే 10 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా జగ్గంపేట డివిజన్ పరిధిలోని ప్రత్తిపాడు మండలంలో మే 12వ తేదీ మంగళవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు జగ్గంపేట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి వీరభద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు.ప్రత్తిపాడు సెక్షన్ కార్యాలయంలో నిర్వహించబడనున్న ఈ కార్యక్రమాన్ని వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్) మరియు ఏపీ ఈపీడీసీఎల్ సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సమావేశానికి సీజీఆర్ఎఫ్ చైర్పర్సన్ డాక్టర్ బి సత్యనారాయణ,సాంకేతిక సభ్యులు ఎం విజయ చాముండి, ఫైనాన్స్ సభ్యులు ఎస్. సుబ్బారావు,స్వతంత్ర సభ్యులు ఎన్ మురళీకృష్ణ తదితరులుహాజరుకానున్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని కోరారు.

## దళిత గళం.. స్వర్గీయ పి.వి. రావు గారికి ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు




**అమలాపురం మే 10 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు, దళిత రత్న స్వర్గీయ శ్రీ పి.వి. రావు గారి 74వ జయంతి సందర్భంగా, అమలాపురం స్థానిక గడియార స్తంభం (క్లాక్ టవర్) వద్ద వారి చిత్రపటానికి గౌరవ శాసనసభ్యులు శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. దళితుల హక్కుల కోసం, వారి అభ్యున్నతి కోసం పి.వి. రావు గారు చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు జల్లి శ్రీనివాసరావు ఎంకే భీమారావు జంగా బాబురావు పోతుల నాగరాజు నాతి శ్రీనివాసరావు పులపర్తి సత్యనారాయణ రేవు తిరుపతిరావు గూటం సాయి అయితా బత్తుల సుభాషిని దేవరపల్లి నరేష్ బొంతు శ్రీను తదితరులు పాల్గొన్నారు

## మాచవరంలో విజయవంతంగా నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం




**మాచవరం మే 10 (అఖండ భూమి న్యూస్):** మాచవరం లోని జిల్లా పరిషత్ హై స్కూల్లో ఆదివారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గురజాల ఎమ్మెల్యే ఎరపతినేని శ్రీనివాసరావు ఆశీస్సులతో మాచవరం టిడిపి నాయకులు ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించామని నిర్వాహకులు వాసవి కళ్యాణమండపం అధ్యక్షులు చిట్టిప్రోలు నరసింహారావు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో కాటూరి మెడికల్ హాస్పిటల్ వారు వివిధ రకాల కంటి జబ్బులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఆపరేషన్ నిమిత్తం హాస్పిటల్ కు రిఫర్ చేశారు అలాగే మహిళలకు గర్భకోశ నివారణకు మరియు ఈసీజీ పలు రకాల రోగాలకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆయా హాస్పిటల్ వైద్యులు మాచవరం టిడిపి నాయకులు కొల్లి కృష్ణమూర్తి పుసులూరి రామయ్య మాజీ ఎంపీటీసీ చల్లపల్లి నరసింహారావు ఏదుల శ్రీనివాసరావు ఎలిశెట్టి నాగేశ్వరరావు కొత్త రాజేశ్వరరావు శ్రీనివాసరావు, గుండా వెంకటేశ్వర్లు ఊటుకూరు సత్యనారాయణ కొత్త సైదారావు వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు. మండలం నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేశారు

## హనుమాన్ జయంతి ప్రశాంతంగా జరుపుకోవాలి



**తుగ్గలి మే 10 (అఖండ భూమి న్యూస్):** పగిడిరాయి గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలను ప్రశాంతంగా, సక్రమంగా నిర్వహించుకోవాలని జొన్నగిరి ఎస్సై మల్లికార్జున గ్రామ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించిన ఎస్సై, స్థానిక పెద్దలు, యువకులు మరియు నిర్వాహకులతో సమావేశమై పండుగ నిర్వహణపై చర్చించారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఎటువంటి గొడవలు, వివాదాలు చోటుచేసుకోకుండా పరస్పర సహకారంతో వేడుకలను నిర్వహించాలని ఆయన కోరారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఊరేగింపులు, శోభాయాత్రల సమయంలో పోలీస్ నియమాలను పాటించాలని, పోలీసులకు సహకరించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చెయ్యేరు లో శివ పార్వతి రొయ్యల ఫీడ్ కార్యాలయంలో అగ్ని ప్రమాద



**కాట్రేనికోన మే 10 (అఖండ భూమి న్యూస్):** కాట్రేనికోన మండలం చెయ్యేరు అగ్రహారంలో ఆదివారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. శివ పార్వతి రొయ్యల ఫీడ్ కార్యాలయంలోఈ ప్రమాదం జరిగింది. సుమారు నాలుగు మోటర్ బైక్ లో దగ్ధమయ్యాయి. ఒక్కసారిగా ఎగసిపడుతున్న మంటలను చూసి స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమయ్యారు. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

## మాచవరంలో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభించిన జడ్పీటిసి. కోటయ్య




**మాచవరం మే 10 (అఖండ భూమి న్యూస్):** మాచవరంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలను ఆదివారం టిటిడి పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి తనయుడు పిడుగురాళ్ల జడ్పీటిసి జంగా వెంకట కోటయ్య ప్రారంభించారు. సందర్భంగా జడ్పీటిసి జంగా కోటయ్య ముందుగా క్రికెట్ ఆడి అందరిని అబ్బురుపరిచారు. ఈ పోటీల్లో గెలుపొందిన మొదటి విజేతకు 50 వేల రూపాయల బహుమతిని జంగా వెంకట కోటయ్య స్వయంగా ప్రకటించారు. అనంతరం క్రికెట్ కమిటీ జడ్పీటిసి జంగా కోటయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు ఆర్గనైజర్లు టిడిపి నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# పవన్.. పవన్.. అని కొట్టుకుంటున్న ఓ వీరాభిమాని గుండె

పవన్ కళ్యాణ్ ను ఒక్కసారి

చూడాలంటున్న "తుని ఠాగూర్"

ప్రజారాజ్యం పార్టీ కోసం పెళ్లిని త్యాగం చేసిన గొప్ప

అభిమానం ఆయన సొంతం

ఆరోగ్యం క్షీణించి మంచం మీదనున్నా

మెగా అభిమాన జపమే

కన్నీళ్లు పెట్టిస్తున్న ఓ అభిమాని కథ..




**తుని మే 10 (అఖండ భూమి న్యూస్):** అభిమానానికి మార్కులేస్తే బహుశా వందకి వంద ఈయనకే వస్తాయేమో..మెగా కుటుంబాన్ని అభిమానించడం చాలా మందికి జీవితంలో ఓ భాగంగా ఉంటుంది.. కానీ ఈయనకు మాత్రం మెగా అభిమానమే జీవితం.. అభిమానానికి తనకు తానే తన జీవితాన్ని ఖరీదుగా కట్టుకున్నాడు.. బతికినా మెగా అభిమానినే.. చనిపోయినా మెగా అభిమానిగానే అంటూ ఎప్పుడో ఒట్టు పెట్టుకున్నాడు.. అందుకే ఇప్పుడు ఈ గుండె పవన్ కళ్యాణ్ కోసం కొట్టుకుంటోంది.. పవన్ కళ్యాణ్ కోసం మాత్రమే కొట్టుకుంటోంది. కాకినాడ జిల్లా తుని మండలం కొలిమేరు గ్రామానికి చెందిన ధారకొండ వెంకటరమణ(ఠాగూర్ ) మెగా ఫ్యామిలీకి ముఖ్యంగా చిరంజీవికి, పవన్ కళ్యాణ్ కి ఎంత అభిమానో ఈ ప్రాంత ప్రజలకు చెప్పనవసరం లేదు.అభిమానమే ఊపిరిగా బతికే మనిషి..చిరంజీవి ప్రజారాజ్యం పెట్టినప్పుడు పార్టీ గెలుపు కోసం అహర్నిశలు శ్రమించారు.. చిరంజీవి ముఖ్యమంత్రి అయ్యేదాకా పెళ్లి చేసుకోనని ఛాలెంజ్ చేసిన వీరాభిమాని ఈయన.. అలాగే ఇప్పటివరకూ కూడా పెళ్లి చేసుకోలేదు...జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి కూడా ఆ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చాలా గొప్పగా చేసిన నిజమైన నాయకుడు... చేతిలో ఉన్న కాస్త సొమ్మును ఖర్చుపెట్టి మరీ పార్టీ కోసం పరితపించిన వ్యక్తి.. ఉదయం లేస్తే మెగా నామజపం తప్ప ఇంకో మాట తెలియని వ్యక్తి..ఎన్నో సాయాలు, ఇంకెన్నో సేవా కార్యక్రమాలు...చిరంజీవి, పవన్ కళ్యాణ్ కోసం ఏమైనా చేసే నిత్యమైన, స్వచ్ఛమైన మెగా అభిమానం ఈయన సొంతం..

**ఆరోగ్యం క్షీణించి..**



**మాట్లాడలేని పరిస్థితుల్లో వెంకటరమణ...**

ధారకొండ వెంకటరమణ పరిస్థితి ప్రస్తుతం చాలా సీరియస్ గా ఉంది. షుగర్ ఎక్కువవడంతో పాదాన్ని పూర్తిగా తొలగించారు.. అలాగే కిడ్నీ ఫెయిల్యూర్ కావడంతో డయాలసిస్ జరుగుతుంది.. ఇన్ఫెక్షన్ ఎక్కువ కావడంతో ఆరోగ్యం పూర్తిగా క్షీణించి ప్రస్తుతం మంచానికే పరిమితమయ్యారు.. మాట కూడా పూర్తిగా రాలేని పరిస్థితిలో రమణ ఉన్నారు..

**బాస్ పవన్ కళ్యాణ్ ను చూసి చనిపోతా...**

జనసేన నాయకులతో రమణ వెంకటరమణ ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న జనసేన నాయకులు కొందరు ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త చోడిశెట్టి గణేష్ ఆధ్వర్యంలో కొలిమేరు గ్రామానికి వెళ్లి వెంకటరమణను పరామర్శించారు. వెంకటరమణ పరిస్థితిని చూసి చలించిపోయారు.. ఇటీవల కాలం వరకు తమతో పాటు తిరిగి పవన్ కళ్యాణ్ గెలుపు కోసం ఎంతో శ్రమించిన వ్యక్తి ఇలా మంచం మీద పడి ఉండడంతో చాలామంది కన్నీటిపర్యంతమయ్యారు.. అయితే ఈ సమయంలో వెంకటరమణ అన్న మాటలను విని కన్నీళు రెట్టింపయ్యాయి.. "" ఒక్కసారి బాస్ ను ఎలాగన్నా చూడాలన్నా.. ఆయన్ని చూసిన తర్వాత హాయిగా చనిపోతా"" అంటూ చిన్న చిన్న మాటలతో వెంకటరమణ చెపుతుంటే అక్కడ ఉన్న నాయకులందరికీ గుండె చెరువైపోయింది... వెంటనే జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబుకు ఫోన్ లో రమణ పరిస్థితిని వివరించారు.. ఒకటి రెండు రోజుల్లో వచ్చి రమణను నేరుగా కలుస్తానని ఈ సందర్భంగా తుమ్మల బాబు తెలిపారు.. మెగా అభిమానం కోసం, ప్రజారాజ్యం, జనసేన పార్టీల కోసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప అభిమాని వెంకటరమణ.. ఈయనకు ఏమీ కాకూడదని మనస్ఫూర్తిగా కోరుకుందాం... ఇలాంటి స్వచ్ఛమైన అభిమానం బతికుండాలి..తనకి ఇష్టమైన నేత పవన్ కళ్యాణ్ ను త్వరలోనే ఆయన కలుసుకోవాలని, కలుసుకున్న తర్వాత మరింత మనోబలం పొంది ఆరోగ్యం మెరుగుపడాలని ఆకాంక్షిద్దాం..

# చిన్నారులను ఆశీర్వదించిన నల్లగొండ డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత...!

**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ మే 10 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ పట్టణంలోని చిన్న వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్ ఆదివారం సందడి నెలకొంది..నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు పున్న కైలాష్ నేత, తన బంధుమిత్రుడు మాంద్ర శ్రీనివాస్ కుమారుడు మరియు కుమార్తెలకు నిర్వహించిన నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు..వేడుకకు విచ్చేసిన పున్న కైలాష్ నేతకు మాంద్ర శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు..ఈ సందర్భంగా కైలాష్ నేత చిన్నారులను ఆత్మీయంగా పలకరించి, వారికి నూతన వస్త్రాలను అందించి, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా దీవించారు..రాజకీయ బిజీ షెడ్యూల్లో ఉన్నప్పటికీ, తన బంధుమిత్రుల శుభకార్యానికి హాజరై వారితో సమయాన్ని గడపడం పట్ల కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు..ఈ వేడుకలో పున్న కైలాష్ నేతతో పాటు జిల్లా స్థాయి కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..మాంద్ర శ్రీనివాస్, అభిమానులు మరియు శ్రేయోభిలాషులు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు వేడుకకు వచ్చిన అతిథులందరినీ పున్న కైలాష్ నేత ఆత్మీయంగా పలకరిస్తూ కాసేపు ముచ్చటించారు..ఈ కార్యక్రమం అంతా అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో ముగిసింది.

# కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖలీల్ కు ఘన సత్కారం...!

సన్మానించిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ శ్రేణులు



**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మున్సిపాలిటీ మే 10 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూరు మున్సిపాలిటీ కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియ ఇటీవల ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది..ఈ ఎన్నికల్లో భాగంగా చండూరుకు చెందిన ప్రముఖ నాయకులు షేక్ ఖలీల్ కో-ఆప్షన్ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు..ఖలీల్ ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర నాయకులు మరియు యువజన కాంగ్రెస్ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు..ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర నాయకులు మొహమ్మద్ గని, రహమతుల్లా, సయ్యద్ మెయిన్ ఖాద్రి, మహమ్మద్ అలీ మాట్లాడుతూ..షేక్ ఖలీల్ మొదటి నుండి ప్రజల పక్షాన ఉంటూ, పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారని కొనియాడారు..ఆయన ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మున్సిపాలిటీ అభివృద్ధిలో ఆయన కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు..యూత్ కాంగ్రెస్ నాయకులు జహంగీర్ బాబా మరియు ఇతర నాయకులు మాట్లాడుతూ, షేక్ ఖలీల్ వంటి నిబద్ధత గల నాయకులకు పదవులు దక్కడం వల్ల సామాన్య కార్యకర్తల్లో ఉత్సాహం పెరుగుతుందని పేర్కొన్నారు..ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఖలీల్‌కు పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## తల్లిని మించిన దైవం లేదు



**పత్తికొండ మే10 అఖండ భూమి న్యూ స్ :**మాతృ దినోత్సవం సందర్భంగా ప లు చోట్ల కుటుంబాలలో జన్మనిచ్చిన క న్నతల్లికి కుటుంబసభ్యులంతా తల్లికి న మస్కరిస్తూ స్వీట్లు మిఠాయిలు పంచు కున్నారు.ఆదివారం పత్తికొండ పట్టణం లో వివిధ చోట్ల మాతృ దినోత్సవం సం దర్భంగా ఘనంగా కేక్ కట్ చేసి జన్మని చ్చిన తల్లి పాదాలకు నమస్కారాలు చే స్తూ పిల్లలంతా మిఠాయిలు స్వీట్లు ఒక రినొకరు తినిపిస్తూ పాదాలకు నమ స్కారాలు పుచ్చుకున్నారు.తల్లుల గు రించి మాట్లాడుతూ భూమి మీద తల్లికి మించిన దైవం లేదని ఆకాశమంత హృ దయం కలిగి తమ పిల్లలు ఏం చేసినా ఓర్చుకునే శక్తి స్వభావం కన్నతల్లికి ఉం టుందని వాపోయారు.తల్లి రుణం తీ ర్చుకోవాలంటే ఎన్ని జన్మలైనా సరిపోద ని అలాంటి మాతృ దినోత్సవం సంద ర్భంగా తల్లి గారికి ఏమి ఇచ్చిన రుణం తీర్చుకోలేమన్నారు.కావున తల్లిని ఎం తో గౌరవించుకోవాలని పురాణాలు పెద్ద లు యువతకు ఆదేశిస్తుంటారు.

## అన్నదాతల కన్నీరు.. అధికారుల నిర్లక్ష్యం:పాల్వాయి ఐకేపీ సెంటర్‌లో రైతులకు నరకప్రాయం



**గుర్రంపోడు మే 10 (అఖండ భూమి న్యూస్):** నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం పాల్వాయి గ్రామంలోని ఐకేపీ సెంటర్ వేదికగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ తీవ్ర వివాదాస్పదంగా మారింది. అధికారులు, నిర్వాహకుల నిర్లక్ష్యంతో అన్నదాతలు కల్లాల్లోనే నరకయాతన అనుభవిస్తున్నారు. పండించిన పంటను అమ్ముకోవడానికి ఓ రైతు గత 20 రోజులుగా ఈ కేంద్రంలో ఎదురుచూస్తున్నాడు. ధాన్యం కుప్పలు పోసి ఇరవై రోజులు గడుస్తున్నా, కనీసం లారీ ఎక్కించే నాథుడే లేకపోవడంతో పంట మొలకలెత్తుతోంది. అకాల వర్షాలు ముంచుకొస్తున్న తరుణంలో ధాన్యాన్ని భద్రపరుచుకోలేక, అమ్ముకోలేక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.ఈ వ్యవహారంలో మరో కీలక అంశం వెలుగులోకి వచ్చింది. రిజిస్టర్‌లో పేరు లేని గుర్రం సాయి అనే వ్యక్తికి సంబంధించిన ధాన్యాన్ని కేంద్రంలోకి ఎలా అనుమతించారు? వాటిని ఎలా కొనుగోలు చేశారు? అన్న ప్రశ్నలు ఇప్పుడు సంచలనంగా మారాయి. మీడియా ప్రతినిధులు ఈ విషయాన్ని ప్రశ్నించగా, ఐకేపీ నిర్వాహకుడు సరైన సమాధానం చెప్పకుండా దాటవేసినట్లు సమాచారం. ఇది కావాలని చేస్తున్న కుట్రనా లేక రైతులను వేధించే ప్లానా అని అన్నదాతలు మండిపడుతున్నారు. రైతుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది. కళ్ల ముందే ధాన్యం పాడవుతున్నా అధికారులు స్పందించకపోవడం దారుణమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, అక్రమాలపై విచారణ జరిపి, తక్షణమే ధాన్యం తరలింపు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# వర్షా కాలంలో నోరూరుంచే మొక్క రెసిపీస్.. ఇలా ట్రై చేయండి!







వర్షాకాలం మొదలైదంటే చాలు వాతావరణంలో మార్పులతో పాటు మన ఆలోచనల్లో కూడా మార్పులు వస్తాయి. వర్షాలు పడిన వెంటనే వేడి వేడిగా, కారంకారంగా ఏదైనా తినాలి అని మనసు లాగేస్తుంది. ముఖ్యంగా వేడిగా బజ్జీలు కనిస్తే మనసు అస్సలు ఆగదు. చటుక్కున నోట్లో వేసుకోవాలనిపిస్తుంది. కానీ అలాంటి ఆయిలీ ఫుడ్ తినడం వల్ల కొన్ని అనారోగ్య సమస్యలు రావచ్చు. కాబట్టి ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా, వర్షం కాలంలో నోటి రుచిగా ఉండే మొక్కజొన్నలు, వాటి నుండి రుచికరమైన, ఆరోగ్యకరమైన వంటకాలను ఎలా తయారు చేసుకోవచ్చో తెలుసుకుందా పదండి. వర్షా కాలంలో లభించే మొక్క జొన్నలు మన ఆరోగ్యానికి ఎంతో ఫోషకాలను అందించడంతో పాటు నోటికి మంచి రుచిని కూడా అందిస్తాయి. అయితే, ఈ మొక్కజొన్నతో మీరు అనేక రకాల రుచికరమైన వంటకాలను తయారు చేసుకోవచ్చు. ఇందుకు కోసం వాటికి కొన్ని రుచికరమైన మసాలా దినుసులు ఉంటే చాలు. మొక్కజొన్నతో రుచికరమైన వంటకం తయారు చేసుకోవచ్చు. వర్షా కాలంలో లభించే మొక్క జొన్నలు మన ఆరోగ్యానికి ఎంతో ఫోషకాలను అందించడంతో పాటు నోటికి మంచి రుచిని కూడా అందిస్తాయి. అయితే, ఈ మొక్కజొన్నతో మీరు అనేక రకాల రుచికరమైన వంటకాలను తయారు చేసుకోవచ్చు. ఇందుకు కోసం వాటికి కొన్ని రుచికరమైన మసాలా దినుసులు ఉంటే చాలు. మొక్కజొన్నతో రుచికరమైన వంటకం తయారు చేసుకోవచ్చు.

ఫస్ట్‌గా రోస్టెడ్ కార్న్ దీన్ని చాలా ఈజీగా తయారు చేసుకోవచ్చ. దీని టేస్ట్ కూడా అదిరిపోతుంది. దీన్ని తయారు చేసుకునేందుకు. మొటగా మీరు ఒక మొక్కజొన్నను తీసుకొని గ్యాస్ మీద తక్కువ మంట మీద వేయించాలి. తరువాత ఒక నిమ్మకాయ తీసుకొని, దానిలో నల్ల ఉప్పు వేసి, మొక్కజొన్న మీద రుద్దు ఆ తర్వాత దాన్ని ఒక ప్లేట్‌లోకి తీసుకొని తింటే చాలా రుచికరంగా ఉంటుంది. ఫస్ట్‌గా రోస్టెడ్ కార్న్ దీన్ని చాలా ఈజీగా తయారు చేసుకోవచ్చ. దీని టేస్ట్ కూడా అదిరిపోతుంది. దీన్ని తయారు చేసుకునేందుకు. మొటగా మీరు ఒక మొక్కజొన్నను తీసుకొని గ్యాస్ మీద తక్కువ మంట మీద వేయించాలి. తరువాత ఒక నిమ్మకాయ తీసుకొని, దానిలో నల్ల ఉప్పు వేసి, మొక్కజొన్న మీద రుద్దు ఆ తర్వాత దాన్ని ఒక ప్లేట్‌లోకి తీసుకొని తింటే చాలా రుచికరంగా ఉంటుంది.

మొక్కజొన్నల్లో తయారు చేసుకునే మరో వంటకం మొక్కజొన్న చాట్. ఇది ఒక ఆరోగ్యకరమైన ఎంపిక. దీన్ని తయారు చేయడానికి, మొదట ఒక పాత్రలో నీటిని మరిగించి, ఆపై మొక్కజొన్న గింజలను ముక్కలుగా కట్‌చేసి వాటిని 10 నిమిషాలు ఉడకబెట్టండి. ఆ తర్వాత దానిని ఒక ప్లేట్‌లో తీసి ఉల్లిపాయ, టమోటా, పచ్చిమిర్చి, ఉప్పు, చాట్ మసాలా జోడించండి. ప్లేట్‌లోకి సర్వ్ చేసుకొని తింటే నోటికి ఎంతో రుచిగా ఉంటుంది. మొక్కజొన్నల్లో తయారు చేసుకునే మరో వంటకం మొక్కజొన్న చాట్. ఇది ఒక ఆరోగ్యకరమైన ఎంపిక. దీన్ని తయారు చేయడానికి, మొదట ఒక పాత్రలో నీటిని మరిగించి, ఆపై మొక్కజొన్న గింజలను ముక్కలుగా కట్‌చేసి వాటిని 10 నిమిషాలు ఉడకబెట్టండి. ఆ తర్వాత దానిని ఒక ప్లేట్‌లో తీసి ఉల్లిపాయ, టమోటా, పచ్చిమిర్చి, ఉప్పు, చాట్ మసాలా జోడించండి. ప్లేట్‌లోకి సర్వ్ చేసుకొని తింటే నోటికి ఎంతో రుచిగా ఉంటుంది.

మొక్కజొన్నల్లో తయారు చేసుకునే మరో వంటకం గ్రిల్డ్ కార్న్. దీన్ని తయారు చేయడానికి, మొక్కజొన్న కాబ్స్ తీసుకొని వాటి తొక్క తీయండి. తరువాత గ్రిల్ ను తక్కువ మంట మీద వేడి చేయండి. తరువాత మొక్కజొన్న కాబ్స్ ను గ్రిల్ మీద ఉంచి, వాటిని మధ్యలో తిప్పుతూ కనీసం 10 నుండి 15 నిమిషాలు ఉడికించాలి. దాని తర్వాత దానిపై వెన్న రాసి, పైన ఉప్పు, చాట్ మసాలా వేయండి. ఇది కూడా చాలా రుచిగా ఉంటుంది. మొక్కజొన్నల్లో తయారు చేసుకునే మరో వంటకం గ్రిల్డ్ కార్న్. దీన్ని తయారు చేయడానికి, మొక్కజొన్న కాబ్స్ తీసుకొని వాటి తొక్క తీయండి. తరువాత గ్రిల్ ను తక్కువ మంట మీద వేడి చేయండి. తరువాత మొక్కజొన్న కాబ్స్ ను గ్రిల్ మీద ఉంచి, వాటిని మధ్యలో తిప్పుతూ కనీసం 10 నుండి 15 నిమిషాలు ఉడికించాలి. దాని తర్వాత దానిపై వెన్న రాసి, పైన ఉప్పు, చాట్ మసాలా వేయండి. ఇది కూడా చాలా రుచిగా ఉంటుంది.

ఈ రోజుల్లో పిల్లలు ప్రతి వంటకంలోనూ జున్ను ఇష్టపడతారు. కాబట్టి మీరు మొక్కజొన్నకు కొత్త వెర్షన్ కూడా ఇవ్వవచ్చు. ముందుగా దానిని నీటిలో మరిగించండి. తరువాత దానికి జున్ను వేసి కొంత సమయం కాల్చండి. మీకు కావాలంటే, మీకు ఇష్టమైన కూరగాయలను కూడా అందులో చేర్చవచ్చు. ఈ రోజుల్లో పిల్లలు ప్రతి వంటకంలోనూ జున్ను ఇష్టపడతారు. కాబట్టి మీరు మొక్కజొన్నకు కొత్త వెర్షన్ కూడా ఇవ్వవచ్చు. ముందుగా దానిని నీటిలో మరిగించండి. తరువాత దానికి జున్ను వేసి కొంత సమయం కాల్చండి. మీకు కావాలంటే, మీకు ఇష్టమైన కూరగాయలను కూడా అందులో చేర్చవచ్చు.

తందూరి మొక్కజొన్న కూడా ఎంతో రుచిగా ఉంటుంది. దీన్ని ఎలా తయారు చేసుకోవాలంటే. ఫస్ట్ మొక్కజొన్న తొక్క తీసి పక్కన పెట్టుకోండి. తరువాత ఒక పాత్రలో నీరు మరిగించి, ఆ తరువాత మొక్కజొన్నను 5 నిమిషాలు ఉంచి, తక్కువ మంట మీద మరిగించండి. తందూరి మసాలా చేయడానికి, పెరుగులో ఉప్పు, ఎర్ర కారం, చాట్ మసాలా నల్ల ఉప్పు కలిపి బాగా కలపండి. తరువాత ఈ మిశ్రమాన్ని బ్రష్ సహాయంతో అప్లై చేయండి. చిన్న స్టౌపై కాల్చుకొండి. తందూరి మొక్కజొన్న కూడా ఎంతో రుచిగా ఉంటుంది. దీన్ని ఎలా తయారు చేసుకోవాలంటే. ఫస్ట్ మొక్కజొన్న తొక్క తీసి పక్కన పెట్టుకోండి. తరువాత ఒక పాత్రలో నీరు మరిగించి, ఆ తరువాత మొక్కజొన్నను 5 నిమిషాలు ఉంచి, తక్కువ మంట మీద మరిగించండి. తందూరి మసాలా చేయడానికి, పెరుగులో ఉప్పు, ఎర్ర కారం, చాట్ మసాలా నల్ల ఉప్పు కలిపి బాగా కలపండి. తరువాత ఈ మిశ్రమాన్ని బ్రష్ సహాయంతో అప్లై చేయండి. చిన్న స్టౌపై కాల్చుకొండి.

### పసుపు పొడిని ఇలా స్టోర్ చేయండి..

# మస్త్ రోజులు నిల్వ ఉంటది..!



వంటగదిలో మనం ప్రతిరోజూ ఉపయోగించే ముఖ్యమైన మసాలా దినుసుల్లో పసుపు పొడి ఒకటి. పసుపు రుచి, రంగుతో పాటు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. అయితే పసుపు పొడిని ఎక్కువ రోజులు సురక్షితంగా నిల్వ చేయడం కొంచెం కష్టమైన పని. ఎందుకంటే సరిగ్గా నిల్వ చేయకపోతే దానిలో చిన్న పురుగులు, దోమలు వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే పసుపు పొడిని తేమ లేని శుభ్రమైన పరిస్థితుల్లో నిల్వ చేయడం చాలా ముఖ్యం. పసుపు కేవలం వంటకాలకే పరిమితం కాదు. ఇది అనేక ఆరోగ్య లక్షణాలను కలిగి ఉంది. భారతీయ సంప్రదాయంలో పసుపు పవిత్రతకు చిహ్నంగా భావించబడుతుంది. ఇందులో ఉండే కర్క్యూమిన్ అనే సహజ పదార్థం శరీరానికి శక్తిని ఇస్తుంది.. దెబ్బలు, వాపులను తగ్గిస్తుంది. పసుపులోని యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు శరీరాన్ని టాక్సిన్ల నుండి కాపాడతాయి. ఈ ప్రయోజనాలను పూర్తిగా పొందాలంటే పసుపు పొడిని సరిగ్గా నిల్వ చేయడం తప్పనిసరి. పసుపు పొడిని సురక్షితంగా నిల్వ చేసే మార్గాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. గాలి చొరబడని సీసాలు లేదా డబ్బాలు.. పసుపు పొడిని గాలి చొరబడని సీసాలు లేదా డబ్బాలలో ఉంచాలి. ముఖ్యంగా గాజు సీసాలు ఉత్తమమైనవి. తేమ లేని ప్రదేశం.. పసుపు పొడి ఉంచే ప్రదేశం పూర్తిగా తేమ లేకుండా.. చలికాలంలో తడి పడే చోటు కాకుండా ఉండాలి. పొడి స్పూన్ వాడకం.. పసుపు పొడిని తీసేందుకు తడి లేని స్పూన్ ఉపయోగించాలి. తడి స్పూన్ వాడితే తేమ చేరి పురుగులు వచ్చే అవకాశం ఉంటుంది. చిన్న భాగాలుగా నిల్వ.. ఒకేసారి ఎక్కువ పసుపు పొడిని ఒకే డబ్బాలో ఉంచకుండా చిన్న చిన్న భాగాలుగా విడదీసి వాడటానికి వేర్వేరు డబ్బాలలో నిల్వ చేయడం మంచిది. కొత్తగా తీసిన పసుపు కొమ్ముల్లో మట్టితో కలిసిన చెదలు ఎక్కువగా ఉంటాయి. అందుకే వాటిని కొన్న వెంటనే శుభ్రంగా కడగాలి. ముందుగా ఒక బౌల్ నిండా నీటిలో వేసి బాగా కదిలిస్తూ చక్కగా కడగాలి మట్టి పూర్తిగా తొలగేలా చూడాలి. అనంతరం ఆ పసుపు తడి లేకుండా ఉండేలా స్పాంజ్ గానీ.. శుభ్రమైన కాటన్ గానీ ఉపయోగించి తుడవాలి. తడి పూర్తిగా పోయేంత వరకు వర్షంలో లేదా తేమ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఉంచకూడదు. పసుపు పూర్తిగా ఆరిన తర్వాత వాటిని కాగితం టవల్ తో చుట్టాలి. తర్వాత గాలి చొరబడని ఏర్ టైట్ డబ్బాలో వేసి ఫ్రిజ్ లోని కూరగాయల విభాగంలో నిల్వ చేయాలి. అవసరమైతే ఆ తరువాత వాటిని చిన్న ముక్కలుగా కట్ చేసి జిప్ లాక్ కవర్ లో పెట్టి ఫ్రీజర్ లో కూడా భద్రపరచవచ్చు. ఇలా చేస్తే పసుపు ఎక్కువ రోజులు నాణ్యతతో ఉండే అవకాశం ఉంటుంది. పసుపు పొడి లాంటి మసాలా పదార్థాలను ఎప్పటికీ నేరుగా ఎండ తగిలే ప్రదేశాల్లో ఉంచకూడదు. ఎక్కువ వెలుతురు లేదా వేడి ఉన్న ప్రదేశాల్లో ఉంచితే పసుపు తన అసలైన లక్షణాలను కోల్పోతుంది. రంగు మారిపోవచ్చు, దుర్వాసన రావచ్చు. అందుకే పసుపు పొడిని చల్లగా నీడ ఉన్న ప్రదేశంలో ఉంచడం ఉత్తమం. ఈ సూచనలు పాటిస్తే మీరు ఇంట్లో ఉన్న పసుపు పొడిని.. అలాగే తాజా పసుపును నాణ్యత కోల్పోకుండా ఎక్కువ రోజుల పాటు తాజాగా ఉంచుకోవచ్చు. ఆరోగ్య ప్రయోజనాలు పొందడానికి ఇలా నిల్వ చేయడమే ఉత్తమమైన మార్గం.

### నేడు ప్రపంచ రక్తదాతల దినోత్సవం.. చరిత్ర, ప్రాముఖ్యత,

# ఈ ఏడాది రక్తదాతల దినోత్సవం థీమ్ ఏమిటంటే..



రక్తదానం చేయండి.. ప్రాణదాత కండి ఈ నినాదం గురించి అందరికీ తెలిసిందే. రక్తదానాన్ని గొప్ప దానంగా భావిస్తారు. ఒక యూనిట్ రక్తంముగ్గురు జీవితాలను కాపాడుతుంది. ఇలా రక్తం దానం చేయడం వలన ప్రాణం కాపాడడమే కాదు.. ఆరోగ్యానికి కూడా లాభం. అత్యవసర పరిస్థితుల్లో సరైన సమయంలో రక్తం అందుబాటులో లేకపోతే.. అది రోగి జీవితానికి ప్రాణాంతకం కావచ్చు. ప్రతి సంవత్సరం జూన్ 14వ తేదీ ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ప్రస్తుతం అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్ప దానంగా పరిగణించబడుతుంది. శరీరంలో తగినంత రక్తం లేకపోవడం ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు.. సరైన సమయంలో రక్తం బాధితునికి అందుబాటులో లేకపోతే.. అప్పుడు రోగి జీవితం ప్రమాదంలో పడవచ్చు. అయితే రక్తదానం ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 14న జరుపుకుంటారు. ఈ రోజు ప్రధాన లక్ష్యం.. ప్రజలలో రక్తదానం గురించి అవగాహన కల్పించడం. కనుక ఈ రోజు ప్రపంచ రక్తదాతల దినోత్సవానికి సంబంధించిన కొన్ని విషయాల గురించి తెలుసుకుందాం. ప్రపంచ రక్తదాతల దినోత్సవం చరిత్ర ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని తొలిసారిగా 2004లో జరుపుకున్నారు. 2005లో 58వ ప్రపంచ ఆరోగ్య సభ దీనిని వార్షిక ప్రపంచ కార్యక్రమంగా ప్రకటించింది. అప్పటి నుంచి రక్తదాతల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 14న జరుపుకుంటున్నారు. జూన్ 14 జీవశాస్త్రవేత్త, వైద్యుడు అయిన కార్ల్ ల్యాండ్‌స్టైనర్ పుట్టినరోజు కూడా. ఆయనను ఆధునిక రక్త మార్పిడి స్థాపకుడు అని పిలుస్తారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం 2025 థీమ్ ప్రతి సంవత్సరం ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని ఒక ప్రత్యేక ఇతివృత్తంతో జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది అంటే 2025 సంవత్సరానికి ఇతివృత్తం "రక్తం ఇవ్వండి, ఆశను ఇవ్వండి: కలిసి మనం అందరం ప్రాణాలను కాపాడుకుందాం". ఈ సంవత్సరం ఇతివృత్తం రక్తదానం ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది.

**జగన్నాథునికి వేప పొడిని నైవేద్యంగా ఎందుకు సమర్పిస్తారో తెలుసా..**

ప్రపంచ రక్తదాతల దినోత్సవం ప్రాముఖ్యత రక్తదానానికి చాలా ప్రాముఖ్యత ఉంది. జూన్ 14 రక్తదాతలను గౌరవించడానికి అంకితం చేయబడింది. ప్రపంచ రక్తదాతల దినోత్సవం రక్తదానం గురించి అవగాహన పెంచి, రక్తదానం చేయమని ప్రజలను ప్రోత్సహిస్తుంది. రక్తదానం చేయడం వల్ల పేద ధనిక అనే తేడాలేకుండా ప్రమాదంలో ఉన్న వ్యక్తి ప్రాణాలను కాపాడవచ్చు. ఇక రక్త దానం చేయడం వలన అనేక ఆరోగ్య లాభాలు కూడా ఉన్నాయి. రక్తదానం ద్వారా శరీరంలో కొత్త రక్తకణాలు ఉత్పత్తి అవుతాయి. ఇది హృదయ ఆరోగ్యానికి మంచిది. రక్త దానం చేయడం కూడా ఒక సామాజిక బాధ్యత. ప్రమాదాలు, శస్త్రచికిత్సలు లేదా రక్తహీనతతో బాధపడుతున్నవారికి మీరు ఇచ్చే రక్తం ఒక వరం.

### డయాబెటిస్‌తో బాధపడుతున్నారా..

# ఈ 6 పానీయాలను అస్సలు తాగకండి..



ఈ మధ్య కాలంలో చాలా మంది డయాబెటిస్‌తో బాధపడుతున్నారు. చిన్న పిల్లలు మొదలుకుని పెద్దల వరకు అందరూ ఈ వ్యాధి బారిన పడుతున్నారు. అయితే, ఈ సమస్య ఉన్నవారు కొన్ని పానీయాలను తీసుకోవడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ఈ రోజుల్లో జీవనశైలి మారిపోవడం వల్ల చాలా మంది ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. అందులో ముఖ్యమైనది డయాబెటిస్. చిన్న పిల్లలు మొదలుకుని పెద్దల వరకు చాలా మంది ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. మధుమేహం ఒకసారి వస్తే, అది శరీరాన్ని నెమ్మదిగా ప్రభావితం చేస్తుంది. కాబట్టి, ఇలాంటి వారు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. అంతేకాకుండా, కొన్ని పానీయాలు నివారించాలి. ఎందుకంటే ఇవి ఆరోగ్యంగా కనిపించవచ్చు కానీ డయాబెటిస్ ఉన్నవారికి ప్రమాదకరం. కాబట్టి, ఈ 6 పానీయాలను అస్సులు తాగకూడదని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**తీపిగా ఉన్న టీ :** రోజూ తాగే టీలో ఎక్కువ చక్కెర కలిపితే అది మధుమేహ ప్రమాదాన్ని పెంచుతుంది. పైగా టీలో ఉండే కెఫిన్ కూడా రక్తంలో చక్కెర స్థాయిని పెంచే ప్రమాదం ఉంటుంది. కాబట్టి, హెర్బల్ టీను మాత్రమే తాగడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

**ఆల్కహాల్ :**మధుమేహం ఉన్నవారు కొన్నిసార్లు మద్యం అప్పుడప్పుడు తాగితే ఏం అవుతుందులే అని అనుకుంటారు. కానీ మద్యంలో చక్కెరలు, కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. తరచుగా తాగితే కాలేయం బలహీనమవుతుంది. ఇది రక్తంలో చక్కెర నియంత్రణను దెబ్బతీసి డయాబెటిస్ రిస్క్‌ను పెంచుతుంది. కాబట్టి, ఆల్కహాల్ పూర్తిగా మానేయడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.

**ఎనర్జీ డ్రింక్స్ :** ఎనర్జీ డ్రింక్స్ లో చక్కెర ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, మధుమేహం ఉన్నవారు వీటిని తీసుకోవడం మంచిది కాదు. సహజ శక్తి కావాలంటే మంచి ఆహారం తీసుకోవడం ఉత్తమం.

**సోడాజి :** డయాబెటిస్ ఉన్న వారికి సోడా ప్రమాదకరం. ఎందుకంటే ఇందులో చక్కెర ఎక్కువగా ఉండేలా తయారు చేస్తారు. రోజూ సోడా తాగితే డయాబెటిస్ పెరిగే ప్రమాదం రెట్టింపు అవుతుంది. దానికంటే కొబ్బరినీరు, తాజా నిమ్మరసం తాగడం మంచిది.

**తీపిగా ఉన్న కాఫీ :** విప్డ్ క్రీమ్, స్వీట్ సిరప్ వేసిన కాఫీలు బయట స్టోర్లలో అందుబాటులో ఉంటున్నాయి. ఇవి రుచిగా ఉంటాయి కానీ ఎక్కువగా తాగితే మధుమేహం, మెటబాలిక్ సిండ్రోమ్ వంటి సమస్యలు వస్తాయి. మంచి అలవాటు కోసం, తక్కువ చక్కెర కాఫీని తీసుకోండి.

**పండ్ల రసాలు :** తాజా పండ్ల రసాలు ఆరోగ్యంగా అనిపించవచ్చు కానీ.. వీటిలో ఫైబర్ తక్కువగా, చక్కెర ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెరను వేగంగా పెంచుతుంది. కాబట్టి పండ్ల రసం కంటే నేరుగా తినడం మంచిది. డయాబెటిస్ ఉన్నవారు ఏదైనా తాగే ముందు ఆలోచించాలి. ఆరోగ్యంగా అనిపించిన, తీపిగా ఉండే పదార్థాలను జాగ్రత్తగా తీసుకోవాలి. సరైన జీవనశైలి, సరైన ఆహారం మధుమేహాన్ని పూర్తిగా నియంత్రించవచ్చు.

# అరటి పండు నల్లగా మారితే పారేస్తున్నారా?

# ఆగండి ప్రయోజనాలు తెలిస్తే షాక్ అవుతారు!

సాధారణంగా అరటిపండు అనగానే పచ్చిగా లేదా కొద్దిగా పండిన వాటిని తినడానికే చాలామంది ఇష్టపడతారు. కానీ, బాగా పండి, తొక్క నల్లగా మారిన అరటిపండ్లను పారేయడం చాలామంది చేస్తుంటారు. నిజానికి, నల్ల మచ్చలు ఏర్పడిన లేదా పూర్తిగా పండిన అరటిపండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని మీకు తెలుసా? పోషకాలు నిండిన ఈ పండ్లు సులభంగా జీర్ణమవుతాయి. వీటిని తినడం వల్ల కలిగే ప్రయోజనాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇప్పుడు ఒక లుక్కేద్దాం. పండిపోయిన అరటిపండ్లు తినడం సాధారణంగా మంచిదే, కొన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అయితే, కొన్ని విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. పండిపోయిన అరటిపండ్లు పోషకాలు నిండినవే, చాలా సందర్భాలలో తినడానికి సురక్షితమైనవే. మీ ఆరోగ్య పరిస్థితిని బట్టి, ముఖ్యంగా మధుమేహం ఉన్నట్లయితే, ఎంత మోతాదులో తీసుకోవాలో చూసుకోవడం మంచిది. ఇలా మెత్తబడిన అరటిపండ్ల ప్రయోజనాలు, తినడం వల్ల కలిగే అనర్థాల గురించి తెలుసుకుందాం..

**సులభంగా జీర్ణం:**అరటిపండు పండిన కొద్దీ, దానిలోని పిండి పదార్థాలు చక్కెరగా మారతాయి. దీనివల్ల జీర్ణం చేసుకోవడం చాలా సులభం. బలహీనమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారికి ఇది మంచిది.

**యాంటీఆక్సిడెంట్లు అధికం:** బాగా పండిన అరటిపండ్లలో యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి కణాల నష్టాన్ని నివారించడంలో సహాయపడతాయి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

**గుండె ఆరోగ్యానికి మంచిది:** వీటిలో పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి.

**మానసిక ప్రశాంతత:** పండిన అరటిపండ్లలో ట్రిప్టోఫాన్ అనే అమినో ఆమ్లం ఎక్కువగా ఉంటుంది. ఇది సెరోటోనిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది, తద్వారా ఒత్తిడి, ఆందోళనలను తగ్గిస్తుంది, మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది.

**కండరాల నొప్పుల నుండి ఉపశమనం :** పొటాషియం అధికంగా ఉండటం వల్ల కండరాల నొప్పులు, తిమ్మిర్లను తగ్గించడంలో సహాయపడుతుంది.

**రొట్టెలు, స్మూతీలకు ఉత్తమం:** బాగా పండిన అరటిపండ్లు తీపిగా, మెత్తగా మారతాయి. ఇవి అరటిపండు బ్రెడ్, మఫిన్‌లు, స్మూతీలు వంటి వాటికి చాలా బాగుంటాయి. వాటి సహజ తీపి వల్ల అదనపు చక్కెర వేయాల్సిన అవసరం కూడా ఉండదు.



**ఎప్పుడు తినకూడదు/జాగ్రత్తలు:**


**చక్కెర స్థాయిలు:** అరటిపండు పండిన కొద్దీ, దానిలోని పిండి పదార్థాలు చక్కెరగా మారతాయి. కాబట్టి, మధుమేహ వ్యాధిగ్రస్తులు లేదా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవాలనుకునే వారు బాగా పండిన అరటిపండ్లను పరిమితంగా తీసుకోవాలి లేదా వాటికి బదులుగా కొద్దిగా పచ్చిగా ఉన్న అరటిపండ్లను ఎంచుకోవడం మంచిది.

**బరువు తగ్గాలనుకునే వారికి:**బాగా పండిన అరటిపండ్లలో చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది కాబట్టి, బరువు తగ్గాలనుకునే వారు వీటిని ఎక్కువగా తీసుకోకపోవడం మంచిది.

**వాసన/శిలీంధ్రం:** పండు పూర్తిగా నల్లగా మారి, పులిసిన వాసన వస్తే, జిగురుగా మారితే లేదా దానిపై శిలీంధ్రం (ఫంగస్/బూజు) కనిపిస్తే వాటిని తినకూడదు.

**లోపల నల్లగా ఉంటే :** తొక్క నల్లగా ఉన్నప్పటికీ, లోపలి గుజ్జు పూర్తిగా నల్లగా, మెత్తగా మారితే వాటిని పడేయడం మంచిది.

# ఇలా చేస్తే ఆరోగ్య సమస్యల నుంచి బయటపడొచ్చు!



ఎనిమిది గంటలైనా కుర్చీలో కూర్చుని కంప్యూటర్‌పై పనిచేస్తూ ఉంటారు. ఇలా ఎక్కువ సేపు కూర్చోవటం వల్ల రకరకాల ఆరోగ్య సమస్యలు వస్తూ ఉంటాయి. ఈ సమస్యలు రాకుండా ఆఫీసులో కూర్చుని చేసే 'యోగా' ఇప్పుడిప్పుడే ప్రాచుర్యంలోకి వస్తోంది. అలాంటి యోగాసనాలేమిటో ఏమిటో చూద్దాం...

**విశ్రాంతి కోసం :** ఎక్కువ సేపు కుర్చీలో కూర్చుని పనిచేస్తే ఒక విధమైన అలసట వస్తుంది. ఇది తొలగిపోవటానికి కుర్చీలో కూర్చునే విశ్రాంతి తీసుకొనే ఆసనం ఒకటుంది. కుర్చీలో నడుమును నిటారుగా ఉంచి...అరిచేతులను తొడలపై ఉంచాలి. మూడు నిమిషాలు కళ్లు మూసుకొని దీర్ఘశ్వాసలు తీసుకోవాలి. ఇలా రోజుకు కనీసం రెండు సార్లు చేస్తే అలసట తొలగిపోతుంది.


**నడుము నొప్పి పోవాలంటే :** నడుము నెప్పి పోవాలంటే ముందు ఉన్న డెస్క్‌పై చేతులు ఉంచాలి. తల పైకెత్తి నడుమును ముందుకు వంచాలి. పది సెకన్ల తర్వాత నడమును లోపలికి వంచి తలను డెస్క్ వైపు వచ్చేలా వంచాలి. ఇలా పది సార్లు చేస్తే నడుము నెప్పికి కొంత ఉపశమనం లభిస్తుంది.

**అరచేయి.. మోచేతి నొప్పులు పోవాలంటే :** పిడికిలి బిగించి చేతిని ముందుకు చాపాలి. పిడికిలిని గుండ్రంగా ఎడమవైపునకు.. ఆ తర్వాత కుడివైపునకు తిప్పాలి. ఇలా పది సార్లు చేసిన తర్వాత రెండు చేతులను ముందుకు చాపి అరిచేతి భాగం ముందకు వచ్చేలా వేళ్లను లాక్ చేయాలి. ఇలా చేతులను ముందుకు.. వెనక్కు కదపాలి. ఇలా పది సార్లు చేయాలి. ఈ రెండు ఎక్సర్‌సైజ్‌ల వల్ల చేతుల నెప్పులు తగ్గుతాయి.ద

**తొడ కండరాల కోసం :** ఎక్కువ సేపు కుర్చీలో కదలకుండా కూర్చుంటే తొడ కండరాలు బిగిసుకుపోతాయి. ఈ ఇబ్బందిని తొలగించటానికి కుర్చీలో నిటారుగా కూర్చుని.. ఎడమ కాలి మడమను కుడి కాలి తొడపై పెట్టాలి. ఆ తర్వాత కళ్లు మూసుకొని 7 నుంచి 10 సార్లు దీర్ఘశ్వాసను తీసుకోవాలి. ఇలా చేస్తే తొడ కండరాలపై ఒత్తిడి తొలగిపోతుంది.

## బ్యాంకు కస్టమర్లకు శుభవార్త.. ఇక కిరాణ షాపుల్లోనూ

# బ్యాంకు అకౌంట్ కేవైసీ.. ఆర్బీఐ కీలక నిర్ణయం..!




బ్యాంకింగ్ కరస్పాండెంట్లు అంటే బ్యాంకు తన ఏజెంట్లుగా నియమించుకునే వ్యక్తులు లేదా సంస్థలు. ఈ వ్యక్తులు బ్యాంకు శాఖలు లేని లేదా చాలా తక్కువ బ్యాంకు శాఖలు లేని ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను అందిస్తారు. ఉదాహరణకు, మీ.. బ్యాంక్ ఖాతాల కేవైసీ అప్‌డేట్‌కు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక పెద్ద అడుగు వేసింది. ఇప్పుడు మీ కేవైసీ అప్‌డేట్ చేసుకోవడం మరింత సులభతరం అయింది. ఆర్బీఐ జూన్ 12, 2025న ఒక నోటిఫికేషన్ జారీ చేసింది. దీనిలో కేవైసీ అప్‌డేట్ రెండు విధానాలను మార్చింది. మొదట ఇప్పుడు బ్యాంకింగ్ కరస్పాండెంట్లు అంటే మీ ప్రాంతంలోని కిరాణా దుకాణం యజమాని వంటి బ్యాంకు ఏజెంట్లు లేదా వంటి సంస్థలు కూడా కేవైసీని అప్‌డేట్ చేస్తాయి. అక్కడికి వెళ్లి మీరు ఈ పనిని పూర్తి చేసుకోవచ్చు. రెండవది బ్యాంకులు ఇప్పుడు కేవైసీ అప్‌డేట్ కోసం కనీసం మూడుసార్లు కస్టమర్లకు ముందుగానే తెలియజేయాలి. అందులో ఒకసారి లేఖ ద్వారా కూడా ఉంటుంది. కేవైసీ అప్‌డేట్ పొందడంలో సమస్యలను ఎదుర్కొనే వారికి ముఖ్యంగా గ్రామీణ, సెమీ-అర్బన్ ప్రాంతాల్లో నివసించే వారికి ఈ మార్పు పెద్ద ఉపశమనం కలిగిస్తుంది.

**బ్యాంకింగ్ కరస్పాండెంట్లు ఎవరు?**

బ్యాంకింగ్ కరస్పాండెంట్లు అంటే బ్యాంకు తన ఏజెంట్లుగా నియమించుకునే వ్యక్తులు లేదా సంస్థలు. ఈ వ్యక్తులు బ్యాంకు శాఖలు లేని లేదా చాలా తక్కువ బ్యాంకు శాఖలు లేని ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను అందిస్తారు. ఉదాహరణకు, మీ వీధిలోని కిరాణా దుకాణం యజమాని, స్వయం సహాయక బృందం మైక్రో ఫైనాన్స్ సంస్థ లేదా ఇతర పౌర సమాజ సంస్థ కూడా బ్యాంకు నుండి అనుమతి పొందినట్లయితే బ్యాంకింగ్ కరస్పాండెంట్లు కావచ్చు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ ప్రకారం, బిజినెస్ కరస్పాండెంట్ అనేది బ్యాంకు శాఖ విస్తరించిన విభాగం. ఇది బ్యాంకింగ్ సౌకర్యాలు తక్కువగా ఉన్న ప్రాంతాలలో బ్యాంకింగ్, ఆర్థిక సేవలను అందిస్తుంది. అంటే ఇప్పుడు మీరు మీ ప్రాంతంలోని కిరాణా దుకాణదారుడి నుండి మీ కేవైసీని అప్‌డే చేసుకోవచ్చు.

**కేవైసీ అప్‌డేషన్‌లో ఆర్బీఐ ఏం మార్చింది?**

కేవైసీ అప్‌డేటింగ్ ప్రక్రియను సులభతరం చేయడానికి రిజర్వ్ బ్యాంకు రెండు ప్రధాన మార్పులను చేసింది. బ్యాంకింగ్ కరస్పాండెంట్లు ఇప్పుడు ని అప్‌డేట్ చేస్తారు. ఇప్పుడు మీ వివరాలలో ఏదైనా మార్పు చేయవలసి ఉంటే, మీరు బ్యాంకు అధీకృత బ్యాంకింగ్ కరస్పాండెంట్లు (బీసీ) ద్వారా స్వీయ-ప్రకటనను ఇవ్వవచ్చు. ఈ స్వీయ-ప్రకటన ఇప్పుడు బ్యాంకు వ్యవస్థలో ఎలక్ట్రానిక్ రూపంలో నమోదు చేస్తారు.

**ఇది ఎలా జరుగుతుంది?**

1.మీరు బీసీలో బయోమెట్రిక్ ఆధారిత ప్రామాణీకరణ ద్వారా వెళ్ళవలసి ఉంటుంది.

2. ఎలక్ట్రానిక్ మోడ్ అందుబాటులో లేకపోతే, మీరు భౌతిక రూపంలో స్వీయ-ప్రకటన ఇవ్వవచ్చు.

3. బీసీ ఈ డిక్లరేషన్, అవసరమైన పత్రాలను వీలైనంత త్వరగా బ్యాంకు శాఖకు పంపాలి. డిక్లరేషన్ లేదా పత్రాలను సమర్పించినందుకు బీసీ మీకు రసీదు ఇస్తుంది.

4. బ్యాంక్ మీ కేవైసీ రికార్డులను అప్‌డేట్ చేస్తుంది. రికార్డులు అప్‌డేట్ అయ్యాయని మీకు తెలియజేస్తుంది.

5. కేవైసీ అప్‌డేషన్ మొత్తం బాధ్యత బ్యాంకింగ్ కరస్పాండెంట్లు పై కాదని.. బ్యాంకుపై ఉంటుందని గమనించడం ముఖ్యం.

కేవైసీ అప్‌డేట్ కోసం మీకు ముందుగానే సమాచారం:

అప్‌డేట్ కోసం కనీసం మూడుసార్లు ముందుగానే కస్టమర్లకు తెలియజేయాలని బ్యాంకులను కఠినంగా ఆదేశించింది. ఇందులో, ఒకసారి లేఖ ద్వారా సమాచారం ఇవ్వడం తప్పనిసరి.

**ప్రక్రియ ఎలా ఉంటుంది?**

1. అప్‌డేట్ గడువు తేదీకి ముందు బ్యాంకు కనీసం మూడుసార్లు కస్టమర్లకు గుర్తు చేయాల్సి ఉంటుంది. ఈ సమాచారాన్ని ఇమెయిల్, లేదా అందుబాటులో ఉన్న ఇతర పద్ధతుల ద్వారా ఇవ్వవచ్చు. కానీ ఒక లేఖను ఒకసారి పంపాలి.

2. గడువు తేదీ తర్వాత కూడా కేవైసీ అప్‌డేట్ చేయకపోతే బ్యాంక్ కనీసం మూడుసార్లు రిమైండర్ పంపవలసి ఉంటుంది. అందులో మరోసారి లేఖ కూడా ఉంటుంది.

3. ఈ లేఖలలో ని ఎలా అప్‌డేట్ చేయాలి? సహాయం కోసం ఎలా సంప్రదించాలి? అప్‌డేట్ చేయకపోతే తలెత్తే సమస్యల గురించి సులభమైన సమాచారం ఉంటుంది.

4. బ్యాంకులు ఈ సమాచారం, రిమైండర్‌ల రికార్డును తమ వ్యవస్థలో ఉంచుకోవాలి. తద్వారా అది ఆడిట్ సమయంలో చూపిస్తారు.


**జనవరి 1, 2026 నాటికి అమలు**

**ఈ నిబంధన ఎందుకు?**

చాలా మంది ప్రజలు ని సకాలంలో అప్‌డేట్ చేయలేకపోతున్నందున ఈ చర్య తీసుకుంది. దీని కారణంగా వారి బ్యాంకింగ్ సేవలు అంతరాయం కలిగిస్తున్నాయి. ముఖ్యంగా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ఎలక్ట్రానిక్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ స్కాలర్‌షిప్, ప్రధాన్ మంత్రి జన్ ధన్ యోజన కింద తెరిచిన ఖాతాలలో కేవైసీ అప్‌డేట్‌లు భారీగా పెండింగ్‌లో ఉన్నాయి. దీని కారణంగా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవడంలో ప్రజలు సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఖాతాలలో కేవైసీ అప్‌డేట్‌లు భారీ సంఖ్యలో పెండింగ్‌లో ఉన్నాయని గమనించినట్లు ఆర్బీఐ తెలిపింది. అందుకే ఆర్బీఐ బ్యాంకులు, ముఖ్యంగా గ్రామీణ, సెమీ-అర్బన్ శాఖలలో కేవైసీ అప్‌డేట్‌ల కోసం శిబిరాలను నిర్వహించాలని, ప్రత్యేక ప్రచారాలను నిర్వహించాలని సూచించింది. అలాగే, అటువంటి ఖాతాలను సక్రియం చేయడంలో సానుభూతి వైఖరిని అవలంబించాలని బ్యాంకులను కోరింది.


## చేసేదీ కూలీ పని, ఉన్నది 40 గజాల ఇల్లు.. రూ.

# కోట్లు టాక్స్ కట్టాలంటూ ఐటీ నోటీసులు..!



ఉత్తరప్రదేశ్‌లోని హాపూర్ జిల్లాలోని చేనేత నగరం పిలు?వాకు చెందిన మొహల్లా రాణా పట్టి మహాదేవ్‌లో నివసిస్తున్న సుభాష్‌కు రూ.7 కోట్ల నోటీసు అందింది. సుభాష్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఆదాయపు పన్ను శాఖ అతనికి ఈ నోటీసు పంపింది. నోటీసు వచ్చినప్పటి నుండి ఆ ప్రాంతంలో కలకలం రేపుతోంది. ఫిర్యాదు తర్వాత, అధికారులు ఈ విషయంపై తీవ్రంగా దర్యాప్తు చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని హాపూర్ జిల్లాలోని చేనేత నగరం పిలు?వాకు చెందిన మొహల్లా రాణా పట్టి మహాదేవ్‌లో నివసిస్తున్న సుభాష్‌కు రూ.7 కోట్ల నోటీసు అందింది. సుభాష్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఆదాయపు పన్ను శాఖ అతనికి ఈ నోటీసు పంపింది. నోటీసు వచ్చినప్పటి నుండి ఆ ప్రాంతంలో కలకలం రేపుతోంది. ఫిర్యాదు తర్వాత, అధికారులు ఈ విషయంపై తీవ్రంగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ విషయంలో అధికారుల నుండి న్యాయమైన దర్యాప్తు జరగాలని కార్మికుడు డిమాండ్ చేశాడు. హాపూర్‌లోని పిలు?వాలోని మొహల్లా రాణా పట్టి మహాదేవ్‌లో నివసించే సుభాష్ చాలా సంవత్సరాలుగా కూలీగా పనిచేస్తున్నాడు. అతను తన కుటుంబాన్ని కూలీపని చేసి, పోషించుకుంటున్నాడు. అయితే, ఫిబ్రవరి 2024లో ఆదాయపు పన్ను శాఖ నుండి సుభాష్ ఇంటికి నోటీసు వచ్చింది. కానీ సుభాష్ ఈ నోటీసును పట్టించుకోలేదు. ఇప్పుడు మరోసారి 10 నుండి 15 రోజుల క్రితం, అతనికి ఆదాయపు పన్ను శాఖ నుండి మరో నోటీసు పంపింది. ఇందులో రూ.7 కోట్ల లావాదేవీ జరిగిందని ప్రస్తావించింది. ఈ నోటీసు తర్వాత, కార్మికుడు సుభాష్ నిద్రపట్టలేదు. అతని కాళ్ళ కింద నుండి నేల జారిపోయినంత పనైంది. ఈ విషయం గురించి సుభాష్ ఇప్పుడు సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చాడు. దీంతో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సుభాష్ ఆ ప్రాంతంలో 40 గజాల ఇంట్లో నివసిస్తున్నాడు. సమాచారం ప్రకారం, 2020-21 సంవత్సరంలో, దోహ్రానాలోని ఒక ఆసుపత్రి నుండి కి సంబంధించిన రెండు పెద్ద లావాదేవీల గురించి ఆదాయపు పన్ను శాఖకు సమాచారం అందింది. ఈ లావాదేవీలో సుభాష్ పేరు కూడా ప్రస్తావనకు వచ్చింది. సమాచారం ప్రకారం, సుభాష్ పేరుతో లలో లావాదేవీలు జరిగాయి. దాదాపు రూ. 3,27,40,680 తోపాటు రూ. 3,75,74,0850 లావాదేవీలు నమోదు అయినట్లు చెబుతున్నారు. లావాదేవీ ఆధారంగా, హాపూర్‌లోని ఆదాయపు పన్ను శాఖ అధికారి ఫిబ్రవరి 9, 2024న నోటీసు జారీ చేసి, ఫిబ్రవరిలో సుభాష్‌కు సమాధానం అడిగారు. కానీ సుభాష్ ఈ మొత్తం ప్రక్రియ గురించి పెద్దగా అవగాహన లేదు. అందుకే అతను నోటీసుకు సమాధానం ఇవ్వలేదు. నోటీసును పట్టించుకోలేదు. నోటీసుకు సమాధానం అందకపోవడంతో, శాఖ కఠినంగా వ్యవహరించడంతో, సుభాష్ అధికారులను సంప్రదించి న్యాయం కోసం వేడుకున్నాడు. ఈ మొత్తం విషయంలో న్యాయమైన దర్యాప్తు నిర్వహించాలని సుభాష్ అధికారులను వేడుకున్నాడు. ఈ విషయం వెలుగులోకి వచ్చిన తర్వాత, అధికారులు కూడా సీరియస్‌గా తీవ్రంగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ మొత్తం కేసులో, సుభాష్ పత్రాల దుర్వినియోగం జరిగిందనే అనుమానం వ్యక్తమవుతోంది. ఇప్పుడు దర్యాప్తు తర్వాతే సుభాష్ కు రూ.7 కోట్ల లావాదేవీకి మధ్య సంబంధం ఏమిటో స్పష్టమవుతుంది.

# డ్రై ఫ్రూట్స్ ధరలు భారీగా పెరగనున్నాయా..? అసలు కారణం ఇదే




దీని ప్రభావం ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తుంది. ముఖ్యంగా డ్రైఫ్రూట్స్ విషయంలో భారతదేశంతో సహా ప్రపంచంలోని అనేక దేశాలలో డ్రై ఫ్రూట్స్, గింజల ధరలు మరింత పెరగవచ్చు. పాకిస్తాన్ ద్వారా దిగుమతులపై నిషేధం విధించనుంది. ఆఫ్ఘనిస్తాన్-ఇరాన్ నుండి సరఫరా అంతరాయం కారణంగా.. ఇరాన్ యుద్ధ ప్రభావరం మరింతగా ఉండనుంది. ఇజ్రాయెల్ ఇరాన్‌పై వైమానిక దాడి చేసింది. దీనికి ప్రతిస్పందనగా ఇరాన్ ఇజ్రాయెల్ వైపు 150 కి పైగా బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. దీని ప్రభావం ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తుంది. ముఖ్యంగా డ్రైఫ్రూట్స్ విషయంలో భారతదేశంతో సహా ప్రపంచంలోని అనేక దేశాలలో డ్రై ఫ్రూట్స్, గింజల ధరలు మరింత పెరగవచ్చు. పాకిస్తాన్ ద్వారా దిగుమతులపై నిషేధం విధించనుంది. ఆఫ్ఘనిస్తాన్-ఇరాన్ నుండి సరఫరా అంతరాయం కారణంగా ఈ ఉత్పత్తుల ధరలు ఇప్పటికే 15 శాతం నుండి 100 శాతానికి పెరిగాయి. ఇప్పుడు ఈ వివాదం కారణంగా వ్యాపారులు మరింత సంక్షోభాన్ని ఎదుర్కోవలసి రావచ్చు. భారతదేశంలో డ్రై ఫ్రూట్స్‌ను ఎక్కువగా దిగుమతి చేసుకునే దేశాలు ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్. ఈ దేశాల నుండి వచ్చే పిస్తా, ఖర్జూరం, ఎండుద్రాక్షలకు ప్రతి సంవత్సరం డిమాండ్ చాలా ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా రంజాన్, ఇతర పండుగల సమయంలో వాటి డిమాండ్ గరిష్టంగా ఉంటుంది.

**పిస్తాపప్పులు, ఖర్జూరాలు, ఎండుద్రాక్షలు దిగుమతి:** ఇరాన్ ద్వారా ఆఫ్ఘన్ మూలానికి చెందిన డ్రై ఫ్రూట్స్ దిగుమతిపై విధించే సుంకంపై స్పష్టత ఇవ్వాలని వ్యాపారులు ఇటీవల కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కానీ ఇప్పుడు ఇరాన్ -ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తత పరిశ్రమకు కొత్త సవాలును తెచ్చిపెట్టింది. ప్రపంచంలోనే అతిపెద్ద డ్రై ఫ్రూట్స్ ఉత్పత్తి చేసే దేశాలలో ఇరాన్ ఒకటి. దీనితో పాటు ఇరాన్ పిస్తాపప్పు ఉత్పత్తి చేసే దేశం. దీనిని భారతదేశం కూడా పెద్ద ఎత్తున దిగుమతి చేసుకుంటుంది. అలాగే మజాఫతి, పియారోమ్ వంటి ఇరానియన్ ఖర్జూర రకాలు భారతదేశంలో చాలా ప్రసిద్ధి చెందాయి. ప్రతి సంవత్సరం దాదాపు 2,700 టన్నుల ఇరానియన్ ఖర్జూరాలు భారతదేశానికి దిగుమతి అవుతాయి. ఇరానియన్ ఎండుద్రాక్షలు, ముఖ్యంగా కాశ్మీరీ రకానికి చెందిన బంగారు, ఆకుపచ్చ ఎండుద్రాక్షలు భారతీయ వినియోగదారులలో బాగా ప్రాచుర్యం పొందాయి. 2023 సంవత్సరంలో దాదాపు 1,000 టన్నుల ఎండుద్రాక్షలు ఇరాన్ నుండి దిగుమతి అయ్యాయి.ట్రేడ్ ఎకానమీ వెబ్‌సైట్ ప్రకారం.. భారతదేశం ప్రతి సంవత్సరం దాదాపు %వి%1.47 బిలియన్ల విలువైన డ్రై ఫ్రూట్స్, గింజలను దిగుమతి చేసుకుంటుంది. ఇరాన్, అమెరికా, ఆస్ట్రేలియా దీనికి ప్రధాన ఎగుమతిదారులు. భారతదేశం ఎక్కువగా దిగుమతి చేసుకునే ఉత్పత్తులలో పిస్తాపప్పులు, ఖర్జూరాలు, ఎండుద్రాక్ష, బాదం. వాల్‌నట్‌లు ఉన్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ వివాదం ఇరాన్ నుండి సరఫరా నెట్‌వర్క్‌ను ప్రభావితం చేయవచ్చు. ఇది భారతదేశంలో ఈ వస్తువుల లభ్యతను తగ్గించవచ్చు. ధరలు మరింత పెరగవచ్చు.

## ఫోన్‌పే, గూగుల్‌పే, పేటీఎం యూజర్లకు

# గుడ్‌న్యూస్.. తగ్గనున్న టైమింగ్..




డిజిటల్ చెల్లింపుల రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన యూపీఐ, భారతదేశంలో దైనందిన జీవితంలో ఒక భాగంగా మారింది. నగదు రహిత లావాదేవీలను సులభతరం చేస్తూ, కోట్లాది మంది ప్రజల ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేసింది. ఇప్పుడు యూపీఐ వినియోగదారులకు మరో శుభవార్త. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తీసుకున్న తాజా నిర్ణయంతో, జూన్ 16 నుంచి యూపీఐ లావాదేవీలు మరింత వేగంగా, సమర్థవంతంగా జరగనున్నాయి. ఈ మార్పులు ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం వంటి ప్రముఖ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా లావాదేవీలు జరిపే వారికి ఎలాంటి ప్రయోజనాలు కల్పిస్తాయి, ఎన్‌పీసీఐ నిర్దేశించిన ఈ మార్పుల వివరాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం. దేశంలో డిజిటల్ చెల్లింపుల విప్లవానికి నాంది పలికిన యూపీఐ లావాదేవీలు ఇకపై మరింత వేగంగా జరగనున్నాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ) తీసుకున్న కీలక నిర్ణయంతో జూన్ 16 నుంచి ఈ మార్పులు అమలులోకి వస్తాయి. వినియోగదారులకు మెరుగైన అనుభూతిని అందించాలనే లక్ష్యంతో ఎన్‌పీసీఐ ఈ చర్యలు చేపట్టింది. యూపీఐ సేవలకు సంబంధించిన వివిధ ఏపీఐల ప్రతిస్పందన సమయాన్ని ఎన్‌పీసీఐ తగ్గించింది. నగదు రహిత లావాదేవీలతో భారతీయుల దైనందిన జీవితాన్ని యూపీఐ సులభతరం చేసింది. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఎన్‌పీసీఐ నిరంతరం కొత్త నిబంధనలు జారీ చేస్తూ ఉంటుంది. తాజా ఆదేశాల మేరకు జూన్ 16 కల్లా తమ వ్యవస్థలలో అవసరమైన మార్పులు చేసుకోవాలని ఎన్‌పీసీఐ తన సభ్యులను ఆదేశించింది. ఎన్‌పీసీఐ జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం, తరచుగా ఉపయోగించే యూపీఐ ఏపీఐలు లావాదేవీ స్థితిని తనిఖీ చేయటం, లావాదేవీ రద్దు (ట్రాన్సాక్షన్ రివర్సల్) వంటి వాటికి గతంలో ఉన్న 30 సెకన్ల ప్రతిస్పందన సమయాన్ని 10 సెకన్లకు తగ్గించారు. అడ్రస్ ధ్రువీకరణ (పే, కలెక్ట్) యూపీఐ ఏపీఐకి సంబంధించిన ప్రతిస్పందన సమయాన్ని కూడా 15 సెకన్ల నుంచి 10 సెకన్లకు కుదించారు. ఈ మార్పులు రెమిటర్ బ్యాంకులు, లబ్ధిదారుల బ్యాంకులు, ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం వంటి పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లకు (పీఎస్పీలు) లాభం చేకూర్చుతాయి. వేగవంతమైన ప్రతిస్పందన సమయాలతో, యూపీఐ వినియోగదారులు సులభంగా లావాదేవీలు పూర్తి చేయవచ్చు. ఫెయిలైన లావాదేవీలను రద్దు చేయటం, చెల్లింపుల స్థితిని తనిఖీ చేయటం వంటివి ఇప్పుడు కేవలం 10 సెకన్లలో పూర్తవుతాయి, ఇది గతంలో ఉన్న 30 సెకన్లతో పోలిస్తే గణనీయమైన మెరుగుదల. "పైన పేర్కొన్న సవరణలు వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరచటానికి ఉద్దేశించినవి. సవరించిన సమయాల్లో ప్రతిస్పందనలు జరిగేలా సభ్యులు తమ వ్యవస్థలలో అవసరమైన మార్పులు చేసుకోవాలి. భాగస్వామి చివరన ఏమైనా ఆధారపడటం ఉంటే, వర్తకుల స్థాయిలో ఏమైనా మార్పులు చేయాల్సి వస్తే, వాటిని కూడా తదనుగుణంగా చూసుకోవాలి" అని ఎన్‌పీసీఐ తన సర్క్యులర్‌లో పేర్కొంది.

## మీ కారు ఏసీ కూలింగ్ తగ్గుతోందా?

# ఈ పొరపాట్లు కావచ్చు.. ఇలా చేయండి



మీ కూలింగ్ వ్యవస్థ జీవితాన్ని పొడిగిస్తాయి. ఈ సాధారణ అలవాట్లను చేర్చడం ద్వారా మీరు మీ కారు ఏసీ మరింత సమర్థవంతంగా నడుస్తుందని నిర్ధారించుకోవచ్చు. ఇంధన ఖర్చులు, నిర్వహణను ఆదా చేస్తూ మిమ్మల్ని సౌకర్యవంతంగా ఉంచుకోవచ్చు. కారులో.. ఉష్ణోగ్రతలు పెరిగేకొద్దీ బాగా పనిచేసే కారు ఎయిర్ కండిషనర్ విలాసవంతమైనదిగా, అవసరమైనదిగా మారుతుంది. అయితే, చాలా మంది డ్రైవర్లు తెలియకుండానే తమ %ాజ% సామర్థ్యాన్ని తగ్గిస్తారు. దీనివల్ల ఇంధన వినియోగం పెరుగుతుంది. అలాగే తగినంత కూలింగ్ ఉండదు. కొన్ని సాధారణ పద్ధతులు దాని సామర్థ్యాన్ని గణనీయంగా మెరుగుపరుస్తాయి. ఇంధనాన్ని ఆదా చేస్తాయి. మీ కూలింగ్ వ్యవస్థ జీవితాన్ని పొడిగిస్తాయి. ఈ సాధారణ అలవాట్లను చేర్చడం ద్వారా మీరు మీ కారు ఏసీ మరింత సమర్థవంతంగా నడుస్తుందని నిర్ధారించుకోవచ్చు. ఇంధన ఖర్చులు, నిర్వహణను ఆదా చేస్తూ మిమ్మల్ని సౌకర్యవంతంగా ఉంచుకోవచ్చు. కారులో చల్లగా ఉండటానికి మీకు సహాయపడే సాధారణ చిట్కాల గురించి తెలుసుకుందాం. వేసవిలో మంచి ఎయిర్ కండిషనర్ లేకుండా కారులో ప్రయాణించడం కష్టంగా అనిపిస్తుంది. సంవత్సరంలో ఈ సమయంలో ఏసీ మిమ్మల్ని చల్లగా ఉంచడానికి మాత్రమే కాకుండా వేడి సంబంధిత అనారోగ్యాలను నివారించడానికి కూడా చాలా అవసరం. మీకు సహాయం చేయడానికి మీ కారు సామర్థ్యాన్ని పెంచడంలో మీకు సహాయపడే 5 చిట్కాల గురించి తెలుసుకుందాం. కారును నీడలో పార్క్ చేయండి: ఎప్పుడు కూడా కారును నీడలో పార్క్ చేయడం మంచిది. కానీ చెట్టు కింద, నీడతో కప్పి ఉండే ప్రదేశంలో పార్కింగ్ చేయడం వల్ల చాలా తేడా ఉంటుంది. ప్రత్యక్ష సూర్యకాంతిలో పార్క్ చేసిన కారు అంతర్గత ఉష్ణోగ్రతలు బయటి గాలి కంటే చాలా ఎక్కువగా ఉంటాయి. దీని వలన మీ ఏసీ కూల్ కావడానికి సమయం పడుతుంది. ప్రారంభించే ముందు వేడి గాలిని బయటకు పంపండి: మీరు ఆన్ చేసే ముందు మీ కారును వెంటిలేట్ చేయాలి. కారు స్టార్ట్ చేసే ముందు కారు విండోను కొద్దిసేపు తెరిచి ఉంచాలి. ఇలా చేయడం వల్ల మీ కారు ఉష్ణోగ్రత తగ్గుతుంది. దీనివల్ల వేగంగా కూలింగ్ అవుతుంది. ప్రత్యక్ష సూర్యకాంతికి దూరంగా కారును పార్కింగ్ చేయడం: కారును చల్లగా ఉంచడం వల్ల మెరుగ్గా పని చేస్తుంది. మీ కారును ప్రత్యక్ష సూర్యకాంతి నుండి లేదా నీడలో దూరంగా ఉంచడం వల్ల వేడెక్కడం నివారించబడుతుంది. ఏసీ బాగా చల్లబరచడం సులభం అవుతుంది.

ఏసీ కండెన్సర్ శుభ్రంగా ఉంచుకోండి: కారు ఏసీ కండెన్సర్ ప్రయాణిస్తున్న గాలి ప్రవాహంలోకి అదనపు వేడిని విడుదల చేయడం ద్వారా రిఫ్రిజెరాంట్‌ను చల్లబరుస్తుంది. గాలి ప్రవాహ మార్గం ధూళి, శిధిలాలతో మూసుకుపోతుంది. ఫలితంగా కూలింగ్ సామర్థ్యం తగ్గుతుంది. మీ కారు ఏసీ కండెన్సర్‌ను క్రమం తప్పకుండా శుభ్రం చేసుకోవడం చాలా ముఖ్యం. రీసర్క్యులేషన్ మోడ్‌ను ఆన్ చేయండి: కారు ఏసీని కాసేపు ఆన్ చేసిన తర్వాత చల్లని గాలి వచ్చినప్పుడు మీరు రీసర్క్యులేషన్ మోడ్‌ను ఆన్ చేయాలి. రీసర్క్యులేషన్ మోడ్ బయటి గాలిని తీసుకోకుండా, కారు క్యాబిన్‌లో అందుబాటులో ఉన్న గాలిని ఉపయోగించుకునేలా చేస్తుంది. ఈ మోడ్ ఏసీ చాలా కష్టపడకుండా కారును త్వరగా చల్లబరచడానికి సహాయపడుతుంది. మీ కారు ఏసీని క్రమం తప్పకుండా సర్వీసింగ్ చేయించుకోండి: మెరుగైన శీతలీకరణ కోసం మీ కారు ఏసీని సకాలంలో సర్వీసింగ్ చేయించుకోవడం ముఖ్యం. ఇది ఏసీ ఉత్తమ స్థితిలో ఉందని, సరైన కూలింగ్‌ను అందిస్తుందని నిర్ధారిస్తుంది. ఏసీలు ఏడాది పొడవునా ఉపయోగంలో ఉండవు. ఎందుకంటే వర్షాకాలం, చలికాలంలో ఏసీ వాడకం తక్కువగా ఉంటుంది. ఎక్కువగా ఉపయోగించుకునేది కేవలం సమ్మర్‌లోనే. ఉపయోగంలో లేనప్పుడు దుమ్ము లేదా ధూళి పేరుకుపోవచ్చు. మీ ఏసీని సర్వీసింగ్ చేయించుకోవడం వల్ల దాని సామర్థ్యం పెరుగుతుంది. సన్‌షేడ్ ఉపయోగించండి: బయట పార్కింగ్ చేసేటప్పుడు మీ విండ్‌షీల్డ్‌లో రిఫ్లెక్టివ్ సన్‌షేడ్ ఉండటం వల్ల అంతర్గత ఉష్ణోగ్రత పెరుగుదల గణనీయంగా తగ్గుతుంది. ఇది మీ ఏసీ నుండి అవసరమైన కూలింగ్ అందిస్తుంది. తక్కువ సమయంలోనే ఎక్కువ కూలింగ్ అవుతుంది. ఇంజిన్ ఆఫ్ చేసే ముందు ఏసీ ఆఫ్ చేయండి: మీరు మీ గమ్యస్థానానికి చేరుకోవడానికి కొన్ని నిమిషాల ముందు మీ ఏసీని ఆపివేయడం లేదా ఇంజిన్‌ను ఆపివేయడం మంచి అలవాటు. ఇది సిస్టమ్ ఎండిపోయేలా చేస్తుంది. వెంట్లలో బూజు పెరుగుదలను నివారిస్తుంది. ఇది చెడు వాసనలకు దారితీస్తుంది. కాలక్రమేణా సామర్థ్యాన్ని తగ్గిస్తుంది.

# క్రూడ్ భగ్గు




అంతర్జాతీయ కమోడిటీ మార్కెట్లో ముడిచమురు ధరలు ఒక్క రోజులో భారీగా పెరిగాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర ఒక దశలో 78.50 డాలర్లకు ఎగబాకినప్పటికీ.. మళ్లీ కాస్త తగ్గి 74.80 డాలర్ల వద్ద స్థిరపడింది. ముడిచమురు ఎగుమతి దేశాల్లో ఒకటైన ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు జరపడం ఇందుకు ప్రధాన కారణం. ఇజ్రాయెల్ దాడికి ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ ఇప్పటికే హెచ్చరించింది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగితే బ్రెంట్ క్రూడాయిల్ రేటు 80 డాలర్లు దాటేయవచ్చని కమోడిటీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇరాన్ అణు కేంద్రాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడి చేసిన ఇజ్రాయెల్.. ఆ దేశ చమురు కేంద్రాలను మాత్రం తాకలేదు. ప్రస్తుతం ఇరాన్ 21 లక్షల బ్యారెళ్ల ముడిచమురును ఎగుమతి చేస్తోంది. భవిష్యత్‌లో ఇజ్రాయెల్ ఇరాన్ చమురు సరఫరాకు భంగం కలిగించినా, ఇరాన్ స్ట్రెయిట్ ఆఫ్ హార్మజ్ నుంచి ఆయిల్ సరఫరాను అడ్డుకున్నా ధరలు మళ్లీ 100 డాలర్ల దిశగా దూసుకెళ్లవచ్చన్న ఆందోళనలూ వ్యక్తమవుతున్నాయి. ప్రపంచ క్రూడ్ సరఫరాలో 20 శాతం ఈ సముద్ర మార్గం ద్వారానే జరుగుతుండడమే ఇందుకు కారణం ముడిచమురు ధరల పెరుగుదలతో ఐఓసీ, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ వంటి దేశీయ ఇంధన విక్రయ కంపెనీలపై తీవ్ర ప్రభావం పడనుంది. క్రూడ్ ధర ఒక డాలర్ పెరిగితే, మన ఇంధన కంపెనీల లాభానికి రూ.200-300 కోట్ల వర కు గండి పడుతుందని అంచనా. పెయింట్ల కంపెనీల తయారీ వ్యయాల్లో సగం వాటా ముడిచమురుదే. పెయింట్ల తయారీదారుల్లో ఇండిగో పెయింట్స్ 2.63 శాతం, బెర్జర్ పెయింట్స్ 0.59 శాతం, ఏషియన్ పెయింట్స్ 0.14 శాతం నష్టపోయాయి. టైర్ల తయారీదారుల్లో సియట్, అపోలో టైర్స్ ఒక శాతానికి పైగా నష్టపోయాయి.

**సామాన్యుడిపై ప్రభావమెంత..?**

ముడిచమురు ధర 80 డాలర్లు దాటి మరింత ఎగబాకితే దేశీయంగా ఇంధన కంపెనీలు పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచాల్సి రావచ్చు. దాంతో వాహనదారులపై భారం పెరగడంతో పాటు సరుకు రవాణా వ్యయం పెరుగుతుంది. ముడిచమురు ధరల పెరుగుదల కారణంగా దిగుమతుల వ్యయం పెరిగితే కరెంట్ ఖాతా లోటును నిర్దేశిత లక్ష్యం మేరకు కట్టడి చేయడం సాధ్యపడదు.

అఖండ భూమి





## చిరు 'MSG'కి 'లీగల్' షీల్డ్.. టాలీవుడ్ చరిత్రలో ఫస్ట్ టైమ్

**మెగాస్టార్ చిరంజీవి నటించిన మన శంకర వరప్రసాద్ గారు సినిమా విషయంలో తప్పుడు రివ్యూలు, బాట్ బేస్డ్ రేటింగ్ లపై కోర్టు మద్దతుతో చర్యలు తీసుకోవడం ఇప్పుడు తెలుగు సినీ ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది.**

టాలీవుడ్ లో తొలిసారిగా డిజిటల్ మిస్ యూజ్ కు అడ్డుకట్ట వేసే దిశగా కీలక అడుగు పడింది. మెగాస్టార్ చిరంజీవి నటించిన మన శంకర వరప్రసాద్ గారు సినిమా విషయంలో తప్పుడు రివ్యూలు, బాట్ బేస్డ్ రేటింగ్ లపై కోర్టు మద్దతుతో చర్యలు తీసుకోవడం ఇప్పుడు తెలుగు సినీ ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. ఇప్పటి వరకు అలాంటి చర్యలు చేపట్టడం ఇదే తొలిసారి. అయితే ఏదైనా మూవీ రిలీజ్ కు ముందే లేదా విడుదలైన వెంటనే, కొంతమంది కావాలనే నెగటివ్ రివ్యూలు పోస్టు చేయడం, ఆటోమేటెడ్ బాట్ల ద్వారా రేటింగ్ లను తగ్గించడం ఇటీవలి కాలంలో టాలీవుడ్ లో పెద్ద సమస్యగా మారింది. దీని వల్ల ప్రేక్షకుల్లో తప్పుదోవ పట్టించే అభిప్రాయాలు ఏర్పడుతున్నాయని ఎప్పటికప్పుడు పలువురు నిర్మాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. - ఆ సంచలన ఫ్రాంచైజీలోనే సరికొత్త ప్రయత్నం! దీంతో ఇప్పుడు మన శంకర వరప్రసాద్ గారు మూవీ మేకర్స్ న్యాయస్థానాన్ని ఇటీవల ఆశ్రయించారు. డిజిటల్ ప్లాట్ ఫారమ్ లలో కావాలనే జరుగుతున్న రివ్యూ బాంబింగ్, ఫేక్ అకౌంట్లు, బాట్ డ్రివన్ నెగిటివ్ క్యాంపెయిన్స్ పై చర్యలు తీసుకోవాలంటూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసును విచారించిన న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. సరైన ఆధారాలు లేని, ఉద్దేశపూర్వకంగా సినిమాకు నష్టం కలిగించే రివ్యూలను పరిమితం చేయాలని కోర్టు ఆదేశించింది. అలాగే బాట్ల ద్వారా రేటింగ్లు తగ్గించే ప్రయత్నాలను నియంత్రించాలని సంబంధిత డిజిటల్ ప్లాట్ ఫారమ్ లకు సూచించింది. ఇది టాలీవుడ్ ఫిల్మ్ ఇండస్ట్రీ చరిత్రలోనే మొదటిసారి కోర్టు మద్దతుతో తీసుకున్న డిజిటల్ లీగల్ షీల్డ్ గా చెప్పాలి. దళపతి విజయ్‌పై హీరో విశాల్ సంచలన వ్యాఖ్యలు అయితే ఆ నిర్ణయం వల్ల ఇకపై సినిమాలపై తప్పుడు ప్రచారానికి కొంత మేర అడ్డుకట్ట పడే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. ఇప్పటివరకు సినిమాల హిట్ లేదా ఫ్లాప్ కేవలం ప్రేక్షకుల స్పందనకే పరిమితమయ్యేది. కానీ సోషల్ మీడియా యూజ్ పెరిగిన తర్వాత కొంతమంది కావాలనే ట్రోలింగ్, నెగటివ్ రివ్యూ క్యాంపెయిన్స్ ద్వారా మూవీపై తప్పుడు ప్రభావం చూపుతున్నారనే విమర్శలు ఉన్నాయి. దీంతో సినిమాల విషయంలో నిర్మాతలు, దర్శకులు, నటులు ఆర్థికంగా కూడా నష్టపోతున్న పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో చిరంజీవి కొత్త సినిమా విషయంలో తీసుకున్న నిర్ణయం, భవిష్యత్తులో మరిన్ని చిత్రాలకు గైడ్ లైన్స్ గా నిలుస్తుందనే చెప్పాలి. సినిమాకు న్యాయపరమైన రక్షణ ఉండడం వల్ల నిజమైన ప్రేక్షకుల అభిప్రాయం మాత్రమే బయటకు వచ్చే అవకాశం ఉంటుంది. మరి చూడాలి ఏం జరుగుతుందో.

## దళపతి విజయ్‌పై హీరో విశాల్ సంచలన వ్యాఖ్యలు

**అందుకే ఇప్పుడు విశాల్ తన సహ నటుడు- స్నేహితుడు దళపతి విజయ్ రాజకీయ ఆరంగేట్రంపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం కోలీవుడ్, రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.**



దళపతి విజయ్ తో సమాంతరంగా కెరీర్ సాగిస్తున్నాడు స్టార్ హీరో విశాల్. కోలీవుడ్ లో అత్యంత కీలకమైన ఫిలింఛాంబర్, నడిగర సంఘం రాజకీయాల్లో అతడు తలమునకలుగా ఉన్నాడు. అలాగే మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా క్యాంపెయిన్ చేయడంలోను సిద్ధహస్తుడు. రాజకీయాల్లో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో అతడు ఎంతో కొంత ప్రభావం చూపుతున్నాడనడంలో ఎలాంటి సందేహం లేదు. అందుకే ఇప్పుడు విశాల్ తన సహ నటుడు- స్నేహితుడు దళపతి విజయ్ రాజకీయ ఆరంగేట్రంపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం కోలీవుడ్, రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. విజయ్ స్థాపించిన -తమిళగ వెట్రి కళగం- (టీవీకే) పార్టీ 2026 అసెంబ్లీ ఎన్నికల దిశగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో విశాల్ ఈ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ాశ్రీంశీ =ఘుం - జననాయగన్.. వేసవికి వెళ్లబోతోందా? తాజా ఇంటర్వ్యూలో అతడు కొన్ని కీలక వ్యాఖ్యలు చేసాడు. --సినిమా రంగం వేరు, రాజకీయం వేరు. సినిమాల్లో మనం ఒక స్క్రిప్ట్ ప్రకారం నటిస్తాం. కానీ రాజకీయాల్లో ప్రజల జీవితాలతో నేరుగా సంబంధం ఉంటుంది. ఇది చాలా బాధ్యతతో, సవాల్‌తో కూడున పని. విజయ్ ఈ నిర్ణయం తీసుకోవడం సాహసోపేతమైనది! అని విశాల్ వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో ఎవరైనా సవాళ్లు ఎదుర్కోవాలని విశాల్ అన్నారు. ఇప్పటికే పాతుకుపోయిన డీఎంకే, ఏఐఏడీఎంకే (ఏఐఏడిఎంకే) వంటి పార్టీలతో తలపడటం అంత సులభం కాదని విశాల్ అభిప్రాయపడ్డారు. అయితే కష్టే ఫలి! అన్న తీరుగా చాలా కష్టపడాలని కూడా విశాల్ సూచించారు. విజయ్‌కు భారీ స్థాయిలో అభిమానులు ఉన్నారు.. కానీ ఆ అభిమానం ఓట్లుగా మారాలంటే క్షేత్రస్థాయిలో ఎంతో కష్టపడాలని పేర్కొన్నారు. చిరు 'మీ+'కి 'లీగల్' షీల్డ్.. టాలీవుడ్ చరిత్రలో ఫస్ట్ టైమ్ తాను కూడా రాజకీయాల్లోకి వస్తానని గతంలోనే ప్రకటించిన విశాల్, సరైన సమయం కోసం వేచి చూస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. నేను ప్రజలకు సేవ చేయడానికి ఎప్పుడూ సిద్ధమే. విజయ్ మార్గాన్ని గమనిస్తున్నానని, భవిష్యత్తులో రాజకీయాల్లోకి వచ్చే అవకాశం ఉందని కూడా సంకేతాలిచ్చారు. తమిళనాడులో 2026 అసెంబ్లీ ఎన్నికలకు కౌంట్‌డౌన్ మొదలైంది. అందుకే దళపతి పూర్తిగా సినిమాలకు గుడ్ బై చెప్పి తన రాజకీయ పార్టీని బలోపేతం చేసే పనిలో ఉన్నారు. విజయ్ ఇప్పటికే తన పార్టీ మేనిఫెస్టోను ప్రకటించేందుకు కసరత్తులు మొదలుపెట్టారని కథనాలొచ్చాయి. ఆ సంచలన ఫ్రాంచైజీలోనే సరికొత్త ప్రయత్నం! ప్రస్తుతం విజయ్ తన చివరి చిత్రం దళపతి 69 షూటింగ్‌ను వేగంగా పూర్తి చేస్తున్నారు. హెచ్ వినోద్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారు. అలాగే విశాల్ తన స్వీయ దర్శకత్వంలో వస్తున్న -తుప్పరివాలన్ 2- షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ సినిమా ప్రమోషన్ల సమయంలోనే విజయ్ రాజకీయాల గురించి ఈ వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ విశాల్ రాజకీయాల్లోకి వస్తే, విజయ్ పార్టీలో చేరే అవకాశం లేకపోలేదు. అతడు గెలిచే పార్టీ ఏదో సర్వే చేసి అటు వైపు మొగ్గు చూపవచ్చని కూడా ఊహాగానాలు సాగుతున్నాయి.

## చీరకట్టులో సమంత సోయగాలు..




సమంత.. టాలీవుడ్ స్టార్ హీరోయిన్ గా భారీ పాపులారిటీ అందుకున్న ఈ ముద్దుగుమ్మ.. ఇటీవల రెండవ వివాహం చేసుకొని కొత్త జీవితాన్ని మొదలుపెట్టింది. గత ఏడాది డిసెంబర్ 1న ప్రముఖ బాలీవుడ్ డైరెక్టర్ రాజ్ నిడిమోరుతో ఈషా యోగ ఫౌండేషన్ సమీపంలో ఉన్న లింగ భైరవి సన్నిధిలో ఏడు అడుగులు వేసింది. వివాహం అనంతరం సినిమాలపై ఫోటోస్ పెట్టింది ఈ ముద్దుగుమ్మ. అందులో భాగంగానే ఈమె తెలుగులో నటిస్తున్న చిత్రం మా ఇంటి బంగారం. ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ పై సహ నిర్మాతగా వ్యవహరిస్తూ ఉండగా.. ఈ చిత్రానికి సమంత భర్త రాజ్ నిడిమోరు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. జననాయగన్.. వేసవికి వెళ్లబోతోందా? సమంతతో ఇదివరకే ఓ బేబీ సినిమా చేసిన డైరెక్టర్ నందిని రెడ్డి మరోసారి మా ఇంటి బంగారం అనే సినిమాకు దర్శకత్వం వహిస్తోంది. ఇక భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమాకు సంబంధించి జనవరి 9వ తేదీన ఈ సినిమా నుంచి టీజర్ ట్రైలర్ ను విడుదల చేశారు. ఇందులో సమంత ఒకవైపు కోడలిగా అత్తవారి మెప్పు పొందడానికి ప్రయత్నం చేస్తూనే.. మరొకవైపు యాక్షన్ పర్ఫామెన్స్ తో ఆకట్టుకుంది. ఈ టీజర్ ట్రైలర్ లాంచ్ లో భాగంగా థియేటర్లో సందడి చేసిన ఈమె తాజాగా అందుకు సంబంధించిన ఫోటోలను ఇంస్టాగ్రామ్ వేదికగా పంచుకుంది. చిరు 'మీ+'కి 'లీగల్' షీల్డ్.. టాలీవుడ్ చరిత్రలో ఫస్ట్ టైమ్ తెలుపు రంగు చీరకు గులాబీ వర్ణం కలిగిన బ్లౌజ్ ధరించి తన అందంతో మరింత ఆకట్టుకుంది. సింపుల్ జువెలరీతో తన మేకోవర్ ను ఫుల్ ఫిల్ చేసిన ఈమె మరింత సింపుల్గా అభిమానుల హృదయాలను దోచుకుంది. సమంతాను చాలా రోజుల తర్వాత ఇలా సంతోషంగా ఉండడం చూసి మనసుకు హాయిగా ఉంది అంటూ అభిమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు. ఏది ఏమైనా సమంత మోములో స్వచ్ఛత అభిమానులనే కాదు నెటిజన్లను కూడా ఆకర్షిస్తోంది.ప్రస్తుతం సమంత షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఆ సంచలన ఫ్రాంచైజీలోనే సరికొత్త ప్రయత్నం! సమంత విషయానికి వస్తే.. ఒకప్పుడు టాలీవుడ్ లో మహేష్ బాబు , అల్లు అర్జున్, రామ్ చరణ్, ఎన్టీఆర్ వంటి స్టార్ హీరోలతో సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. కెరియర్ పీక్స్ లో ఉండగానే నాగచైతన్యను ప్రేమించి పెళ్లి చేసుకుంది. కానీ ఇద్దరి మధ్య విభేదాలు రావడంతో పెళ్లైన నాలుగేళ్లకే విడిపోయి అందరిని ఆశ్చర్యపరిచారు. ఆ తర్వాత కాలంలో మయోసైటీస్ వ్యాధి బారిన పడి కొంతకాలం ఇండస్ట్రీకి కూడా దూరమయింది సమంత. ఇక తర్వాత తన ఆరోగ్యాన్ని చక్కబెట్టుకొని ఇప్పుడు మళ్ళీ వెబ్ సిరీస్ లు సినిమాలు చేస్తూ బిజీగా మారిపోయింది. ఇకపోతే శుభం సినిమాతో తెలుగులో సినిమా తీసి నిర్మాతగా సక్సెస్ అందుకున్న ఈమె.. ఇలాగే ఒక వైపు హీరోయిన్గా మరొకవైపు నిర్మాతగా మరింత సక్సెస్ అవ్వాలని అభిమానులు కోరుకుంటున్నారు.



## రాజా సాబ్.. ఊహించిన దాని కంటే ఎక్కువగానే వచ్చింది

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా ది రాజా సాబ్. హార్రర్ కామెడీ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రేక్షకుల ముందుకొచ్చింది. భారీ అంచనాలతో రిలీజైన ది రాజా సాబ్ మిక్స్డ్ టాక్ ను తెచ్చుకుంది. ఆడియన్స్ నుంచి రాజా సాబ్ కు మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ మూవీకి ఓపెనింగ్స్ మాత్రం భారీగా వచ్చాయి. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ రాజా సాబ్ బ్లాక్ బస్టర్ మీట్ పేరిట ఓ ఈవెంట్ ను ఏర్పాటు చేసింది. ఈ సక్సెస్ సెలబ్రేషన్స్ లో డైరెక్టర్ మారుతి, నిర్మాత టిజి విశ్వప్రసాద్ తో పాటూ ముగ్గురు హీరోయిన్లు కూడా పాల్గొన్నారు. ఈవెంట్ లో భాగంగా నిర్మాత టిజి విశ్వప్రసాద్ మాట్లాడుతూ రాజా సాబ్ గురించి మాట్లాడిన మాటలు ఆసక్తికరంగా ఉన్నాయి. రూ.100 కోట్లు అనుకుంటే రూ.112 కోట్లు వచ్చాయి రాజా సాబ్ సినిమా రిజల్ట్ విషయంలో తాము చాలా సంతోషంగా ఉన్నామని, సినిమా రిలీజవక ముందు రాజా సాబ్ డే1 రూ.100 కోట్లు దాటుతుందనుకున్నామని కానీ తాము ఊహించిన దానికంటే ఎక్కువగా రూ.112 కోట్లు వచ్చాయని, ఇది తమకు చాలా పెద్ద విషయమని అందుకే ఈ సినిమా విషయంలో చాలా హ్యాపీగా ఉన్నట్టు నిర్మాత విశ్వప్రసాద్ చెప్పారు. మిక్స్డ్ రియాక్షన్స్ ఉన్న మాట నిజమే రాజా సాబ్ ఓ హార్రర్ ఫాంటసీతో వచ్చిన సినిమా అని, ఇప్పుడిప్పుడే చిన్న పిల్లలతో కలిసి ఫ్యామిలీలు థియేటర్లకు రావడం మొదలుపెట్టాయని ఆడియన్స్ ఈ సినిమా చూడ్డానికి ఆసక్తికరంగానే ఉన్నారని చెప్పారు. అయితే ఈ సినిమా విషయంలో స్టోరీ పరంగా కొందరి నుంచి మిక్స్డ్ రియాక్షన్ ఉన్నప్పటికీ రాజా సాబ్ సంక్రాంతి సీజన్ లో వచ్చిన మంచి సినిమా అవుతుందని ఆయన పేర్కొన్నారు. 10 రోజులు ఆగితే తెలుస్తోంది సినిమా రిజల్ట్ ఏంటనేది ఒక షో లోనో, ఒక రోజులోనే డిసైడ్ చేయడం కరెక్ట్ కాదని, సంక్రాంతి పండగ రానుందని, మరో 10 రోజులు ఆగితే రాజా సాబ్ సినిమా అంటే ఏంటో తెలుస్తుందని డైరెక్టర్ మారుతి అన్నారు. మరి చిత్ర దర్శకనిర్మాతలు చెప్తున్నట్టు పండగ సీజన్ లో రాజా సాబ్ ఏదైనా మ్యాజిక్ చేస్తుందేమో చూడాలి. తమన్ సంగీతం అందించిన ఈ సినిమాలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటించిన సంగతి తెలిసిందే.

## టాక్సిక్ వైరల్ బ్యూటీ ఎవరు? గీతూ క్లారిటీ ఇదిగో



స్టార్ హీరో యశ్ లీడ్ రోల్ లో తెరకెక్కుతున్న టాక్సిక్ మూవీ గ్లింప్స్ సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారి తీసిన విషయం తెలిసిందే. ముఖ్యంగా ఆ గ్లింప్స్ లోని ఇంటిమేట్ సన్నివేశాల్లో కనిపించిన నటి ఎవరనే అంశం వైరల్ గా మారింది. ఆ సమయంలో హాలీవుడ్ నటి నటాలీ బర్న్ పేరు ట్రెండ్ కావడంతో దర్శకురాలు గీతూ మోహన్ దాస్ రెస్పాండ్ అయ్యి క్లారిటీ ఇచ్చారు. యశ్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన టాక్సిక్ గ్లింప్స్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. కేజీయఫ్ లాంటి బ్లాక్‌బస్టర్ తర్వాత యశ్ చేస్తున్న సినిమా కావడంతో అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్ అప్స్ అనే ఉపశీర్షికతో రూపొందుతున్న ఆ చిత్రం, డార్క్ అండ్ ఇంటెన్స్ టోన్ తో సాగనున్నట్లు గ్లింప్స్ ద్వారా అర్థమైంది. జననాయగన్.. వేసవికి వెళ్లబోతోందా? అయితే గ్లింప్స్ లో శ్మశానం వద్ద కారులో చూపించిన కొన్ని బోల్డ్, ఇంటిమేట్ సన్నివేశాలు విమర్శలకు దారి తీశాయి. ముఖ్యంగా మహిళా దర్శకురాలైన గీతూ మోహన్ దాస్ ఇలాంటి సన్నివేశాలు తెరకెక్కించడంపై కొందరు నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మరికొందరు విమర్శించగా.. ఇంకొందరు మద్దతు తెలిపారు. దీంతో గీతా మోహన్ దాస్ స్పందించారు. "మహిళా దర్శకురాలు ఇలాంటి సన్నివేశాలు తీశిందని విమర్శలు రావడం చూసి నేను చిల్ అవుతున్నాను. కథకు అవసరమైనదే తెరపై చూపించాం" అని సోషల్ మీడియాలో తెలిపారు. అదే సమయంలో గ్లింప్స్ లో యశ్ తో కలిసి కనిపించిన నటి ఎవరనే అంశంపై క్లారిటీ ఇచ్చారు. ఆ సన్నివేశాల్లో నటించింది నటాలీ బర్న్ కాదని, ఆమె పేరు బీట్రీజ్ టాఫెన్ బాచ్ అని చెప్పారు. చిరు 'మీ+'కి 'లీగల్' షీల్డ్.. టాలీవుడ్ చరిత్రలో ఫస్ట్ టైమ్ బీట్రీజ్ టాఫెన్ బాచ్ హాలీవుడ్ లో మంచి క్రేజ్ ఉన్న నటి. ప్రముఖ టీవీ సిరీస్ బ్రూక్లిన్ నైన్-నైన్ ద్వారా ఆమెకు గుర్తింపు లభించింది. అలాగే డిస్నీ యానిమేటెడ్ చిత్రం ఎన్కాంటోలో కూడా ఆమె కీలక పాత్రలో నటించారు. టాక్సిక్ లో బీట్రీజ్ పాత్ర కథలో కీలకంగా ఉండనుందని సమాచారం. ఇక సినిమా విషయానికి వస్తే, యశ్ తో పాటు ఐదుగురు హీరోయిన్లు ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు. నదియా పాత్రలో కియారా అద్వాణీ, ఎలిజిబెత్ పాత్రలో హ్యూమా ఖురేషీ, గంగ రోల్ లో నయనతార, రెబెకాగా తారా సుతారియా, మెలిసా పాత్రలో రుక్మిణీ వసంత్ కనిపించనున్నారు. విభిన్నమైన పాత్రలు, బోల్డ్ నేరేటివ్, ఇంటెన్స్ ప్రెజెంటేషన్ తో టాక్సిక్ కచ్చితంగా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించనుందని మేకర్స్ చెబుతున్నారు. మరి సినిమా ఎలా ఉంటుందో.. ఎంతటి హిట్ అవుతుందో వేచి చూడాలి.

## నార్త్ ఇండియాలో తడబడ్డ రాజా సాబ్.. గత సినిమాలతో పోలిస్తే..

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నుంచి సినిమా వస్తుందంటే బాలీవుడ్ లో కూడా భారీ అంచనాలు ఉంటాయి. బాహుబలి సిరీస్ తర్వాత అక్కడ ప్రభాస్ కు ఒక సెపరేట్ మార్కెట్ క్రియేట్ అయింది. కానీ లేటెస్ట్ గా విడుదలైన 'ది రాజా సాబ్' మాత్రం హిందీ బెల్ట్ లో ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోయింది. సంక్రాంతి కానుకగా భారీ ఎత్తున విడుదలైనప్పటికీ, నార్త్ ఇండియాలో ఈ చిత్రానికి ఓపెనింగ్స్ డల్ గానే వచ్చాయి. అక్కడి ట్రేడ్ వర్గాల అంచనా ప్రకారం మొదటి రోజు ఈ సినిమా కేవలం 5.5 నుంచి 6 కోట్ల రూపాయల నెట్ కలెక్షన్లు మాత్రమే సాధించినట్లు తెలుస్తోంది. ాశ్రీంశీ =ఘుం - చిరు 'మీ+'కి 'లీగల్' షీల్డ్.. టాలీవుడ్ చరిత్రలో ఫస్ట్ టైమ్ ప్రభాస్ గత చిత్రాల ట్రాక్ రికార్డ్ తో పోలిస్తే ఇది చాలా తక్కువ అని చెప్పాలి. బాహుబలి తర్వాత ఆయన నటించిన సినిమాలన్నీ దాదాపు 20 కోట్లకు పైగా నెట్ ఓపెనింగ్స్ సాధించాయి. సాహో సినిమా మొదటి రోజే హిందీలో సుమారు 24 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ అందుకుని అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆ స్థాయి క్రేజ్ ఉన్న ప్రభాస్ సినిమాకు ఇప్పుడు సింగిల్ డిజిట్ ఓపెనింగ్స్ రావడం ట్రేడ్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రాజా సాబ్ కంటే తక్కువ ఓపెనింగ్స్ సాధించిన ప్రభాస్ సినిమా అంటే అది కేవలం రాధే శ్యామ్ మాత్రమే. ఆ చిత్రం మొదటి రోజు అంచనాల ప్రకారం హిందీలో దాదాపు 4 నుంచి 5 కోట్ల మధ్య నెట్ అందుకుంది. మళ్ళీ ఇప్పుడు దాదాపు అదే స్థాయి వసూళ్లు రాజా సాబ్ కి వచ్చాయి. హిందీ ఆడియన్స్ లో రాజాసాబ్ సినిమాపై పెద్దగా అవగాహన లేకపోవడం, ప్రమోషన్లు కూడా నామమాత్రంగానే ఉండటం వల్లే ఇంత తక్కువ కలెక్షన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. ాశ్రీంశీ =ఘుం - ఆ సంచలన ఫ్రాంచైజీలోనే సరికొత్త ప్రయత్నం! దీనికి తోడు సినిమాకు మిక్స్డ్ టాక్ రావడం, మౌత్ టాక్ కూడా వీక్ గా ఉండటంతో నార్త్ లో రాజా సాబ్ మరింత స్లో అయ్యింది. సలార్ సినిమా కూడా హిందీలో దాదాపు 15 కోట్లకు పైగా నెట్ వసూలు చేయగా, కల్కి 2898ాూణ సుమారు 22 కోట్ల నెట్ కలెక్షన్లతో అదరగొట్టింది. ఆ సినిమాలతో పోలిస్తే రాజా సాబ్ వసూళ్లు చాలా తక్కువ. రాబోయే వీకెండ్ లో ఈ సినిమా హిందీలో పుంజుకోవడం అంత ఈజీ కాదు. సౌత్ లో ప్రభాస్ కు ఉన్న క్రేజ్ వల్ల వంద కోట్ల మార్కును దాటినప్పటికీ, హిందీ మార్కెట్ లో మాత్రం సినిమా ఊహించని షాక్ ఇచ్చింది. హారర్ కామెడీ జోనర్ అక్కడి ప్రేక్షకులకు అంతగా కనెక్ట్ కాలేదా లేక సరిగ్గా ప్రమోట్ చేయకపోవడం వల్ల జనాలు థియేటర్లకు రాలేదా అనేది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.

**అంచనాల ప్రకారం ప్రభాస్ హిందీ ఓపెనింగ్స్ లెక్కలు ఒకసారి గమనిస్తే..**

సాహో: రూ. 24 కోట్లు రాధే
శ్యామ్: రూ. 4-5 కోట్లు ఆదిపురుష్: రూ. 37-40 కోట్లు
సలార్: రూ. 15 కోట్లు
కల్కి 2898 AD: రూ. 22 కోట్లు
ది రాజా సాబ్: రూ. 5.5-6 కోట్లు

